



# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

సంపుటి: 02 | సంచిక: 26 | ఎడిటర్: మేనం శ్యామ్ | శుక్రవారం 14-08-2026 | పేజీలు: 10


## సిరా చుక్క


వ్యవస్థలాన్ని భ్రష్టుపడ్డాయి
రాజకీయం రంగు మారింది
రంగు మారిన రాజకీయ నాయకుల మాత్రం
దోపిడీ ఆగడం లేదు
10 సంవత్సరాల టిఆర్ఎస్ దోపిడీ
రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ దోపిడీ
పేటెంట్ హక్కు లాగా అధికారం ఉన్నోడు
దోచుకుంటున్నాడు
పేదోడికి న్యాయం జరగడం లేదు
పోలీస్ స్టేషన్లో అన్యాయమే,
ఎమ్మార్వో ఆఫీస్ లో అన్యాయమే
పేదోడు చెప్పులు అరిగేలా తిరిగిన కూడా
న్యాయం దొరకడం లేదు
చివరికి న్యాయస్థానాలకు కూడా
డబ్బున్నోడిదే రాజ్యం
చదువు సంధ్య అవసరం లేదు
మన వ్యవస్థలు ఎప్పుడు మారతాయి
మన రాజకీయాలు ఎప్పుడు మారుతాయి
ప్యూన్ ఉద్యోగానికి డిగ్రీ క్వాలిఫికేషన్
మరి ఎమ్మెల్యేకు ఏ క్వాలిఫికేషన్ ?
చట్టాలు చేసే పార్లమెంట్కు వెళ్లే ఎంపీకి
ఏ క్వాలిఫికేషన్ ?
ఇంకా ఎప్పుడు రా నా పేదోడు మారేది
దొంగ రాజకీయ బ్రోకర్ గాళ్లను
బొంద పెట్టేది ఎప్పుడు ?
జంజీ యువత ప్రొటెస్టు చేయడంతోనే
సరిపోతుందా రాజకీయాలకు వచ్చేదెప్పుడు
వస్తే సీట్లు ఇచ్చేది ఎవడు వచ్చినోడు వచ్చినట్టు
సంపాదించుకుంటున్నాడు కానీ
నా పేదోడికి ఒరిగేదేముంది ?

– గోవు వెంకట్ రెడ్డి ....,
గాయిత్రినగర్, హైదరాబాద్...

### ప్రజల కోసం పరుగులు.. కుటుంబం కోసం కన్నీళ్లు..

# పోలీసుల 'బిఫర్కేషన్' కష్టం!

- ఒక కమిషనరేట్లో జీతం.. మరో కమిషనరేట్లో డ్యూటీ
- 'ఆర్డర్ టు సర్వ్' విధానంతో ఎస్ఐలు, కానిస్టేబుళ్లకు ఇబ్బందులు
- కుటుంబాలకు దూరంగా రోజూ సుమారు 60 కి.మీ వరకు ప్రయాణం
- పోస్టింగ్పై స్పష్టత కరవు
- బదిలీల్లో ఆప్షన్ ఇవ్వాలని.. తమ సమస్యలు పరిష్కరించాలని పోలీసుల వేడుకోలు
- అటు బార్య బర్తలకు దూరం పెరిగి జీవితాలు అగమ్య గోచనం
- డ్యూటి టూ డివో అన్నట్టు ఉంది




**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణలో పోలీస్ కమిషనరేట్ల పునర్విభజన తర్వాత ఎస్ఐలు, కానిస్టేబుళ్లకు కొత్త తలనొప్పులు మొదలయ్యాయనే ఆవేదన వ్యక్తమవుతోంది. కమిషనరేట్ల బిఫర్కేషన్ ప్రక్రియలో భాగంగా ఒక కమిషనరేట్కు చెందిన పోలీసు సిబ్బందిని మరో కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో 'ఆర్డర్ టు సర్వ్' విధానంలో విధులు నిర్వహించేందుకు పంపిస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు. దీంతో జీతం ఒక కమిషనరేట్ నుంచి వస్తుండగా.. విధులు మాత్రం మరో కమిషనరేట్లో చేయాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు.

**బిఫరేషన్తో కొత్త సమస్యలు**

రాష్ట్రంలో పోలీస్ కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణలో భాగంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లు ఏర్పాటయ్యాయి. ఈ మార్పుల నేపథ్యంలో పాత కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న ఎస్ఐలు, కానిస్టేబుళ్లను కొత్త పరిధులకు అనుగుణంగా సర్దుబాటు చేస్తున్నారు. అయితే సిబ్బంది అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా 'ఆర్డర్ టు సర్వ్' పేరుతో తాత్కాలికంగా ఇతర కమిషనరేట్ల పరిధిలోని స్టేషన్లకు పంపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

**ఒకచోట జీతం.. మరోచోట విధులు**

ఒక పోలీసు ఉద్యోగి అధికారికంగా ఒక కమిషనరేట్కు చెందినవాడిగా కొనసాగుతున్నప్పటికీ.. మరో కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించాల్సి

మిగతా 2లో

### ఓ కానిస్టేబుల్ ఆవేదన

పోలీసు ఉద్యోగం అంటేనే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండటం. ఆ బాధ్యతను మేము ఎప్పుడూ తప్పించుకోలేదు. శాంతిభద్రతల కోసం రాత్రింబవళ్లు పని చేస్తున్నాం. కానీ మాకు కూడా తల్లిదండ్రులు ఉన్నారు.. భార్యా పిల్లలు ఉన్నారు.ఒక కమిషనరేట్లో ఉద్యోగం ఉంటే.. మరో కమిషనరేట్లో డ్యూటీ చేయాల్సి వస్తోంది. రోజూ దూర ప్రాంతం నుంచి ప్రయాణం చేస్తూ విధులకు రావడం వల్ల కుటుంబంతో గడిపే సమయమే ఉండటం లేదు. వృద్ధులైన తల్లిదండ్రులకు అవసరమైన సమయంలో దగ్గర ఉండలేకపోతున్నాం. పిల్లల చదువులు, భార్య ఆరోగ్యం, ఇంటి బాధ్యతలు అన్నీ దూరం నుంచే చూసుకోవాల్సి వస్తోంది.మా కుటుంబాలను పట్టించుకోవడం లేదని కాదు.. మేము కూడా కుటుంబం కోసం జీవించే మనుషులమే.ఎప్పుడు ఎక్కడికి పంపిస్తారో తెలియని పరిస్థితి మాకు మానసికంగా ఎంతో ఒత్తిడిని కలిగిస్తోంది. ఒక ప్రాంతంలో పనిచేసే అవకాశం కల్పించి.. కనీసం కుటుంబాన్ని సక్రమంగా చూసుకునే వెసులుబాటు ఇవ్వాలని కోరుతున్నాం.ప్రజల భద్రత కోసం మా జీవితాలను అంకితం చేస్తున్నాం. కనీసం మా పిల్లల భవిష్యత్తు, మా తల్లిదండ్రుల బాగోగులు చూసుకునేంత వెసులుబాటు ప్రభుత్వం కల్పించాలి. ఇదే మా విజ్ఞప్తి.



## నినాదాల నడుమ..

# వందేమాతరం తో ముగింపు

- 19 రోజుల సమావేశాలకు తెర
- ఉభయ సభలు నిరవధిక వాయిదా
- 12 కీలక బిల్లులకు ఆమోదం
- చివరి రోజూ ప్రతిపక్షాల ఆందోళనలతో దద్దరిల్లిన పార్లమెంట్

**ప్రజా వాయిస్,న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రాజకీయ వేడి, ప్రతిపక్షాల ఆందోళనలు, అధికార పక్షం సమాధానాల మధ్య గురువారంతో ముగిశాయి. 19 రోజుల పాటు సాగిన సమావేశాలకు చివరి రోజున కూడా నిరసనల సెగ తప్పలేదు. లోక్సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష సభ్యుల నినాదాలు మార్మోగుతుండగానే కీలక బిల్లులకు ఆమోదం లభించింది. చివరకు 'వందేమాతరం' గీతాలాపన అనంతరం ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు.

**12 బిల్లులకు గ్రీన్సిగ్నల్**

వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ ఉభయ సభలు మొత్తం 12 కీలక బిల్లులకు ఆమోదం తెలిపాయి. చివరి రోజున రాజ్యసభలో 'మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు–2026'కు ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఆమోదం లభించింది. అంతకుముందు రోజు లోక్సభ ఈ బిల్లును ఆమోదించింది.

**అమిత్ షా రాగానే నినాదాలు**

లోక్సభలో గురువారం ఉదయం నుంచే ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలోకి రాగానే ప్రతిపక్ష ఎంపీలు తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. 'క్షమాపణ చెప్పాలి', 'లాఠీఛార్జ్కు ఆదేశించింది ఎవరు?' అంటూ ప్రశ్నించారు. అధికారపక్ష సభ్యులు కూడా నినాదాలకు దిగడంతో

మిగతా 2లో

## చక్రాలపై కలలు..
## విషాదంలో ముగిసిన ప్రయాణం

- బస్తర్ యాత్రలో ఘోర విషాదం
- 24 ఏళ్ల మహిళా బైకర్ రిద్ధి దివ్యేశ్ ఠక్కర్ దుర్మరణం
- 23 మంది మహిళా రైడర్లతో కలిసి బైక్ ట్రిప్
- మార్కటోలా ఘాట్లో భారీ వాహనం ఢీ.. ఆగకుండా పరార్

2 లో



# హిందూ,ముస్లిం భేదం లేదు..

- తెలంగాణ రైజింగ్లో భాగస్వాములు కండి: సీఎం రేవంత్రెడ్డి
- 782 మంది మైనారిటీ ప్రతిభా వంతులకు అభినందనలు
- యువతకు నైపుణ్యమే భవిష్యత్ ఆయుధమని ఉద్ఘాటన
- ఉద్యోగ నియామకాల్లో ప్రక్షాళన.. అడ్డంకులను అధిగమించి న్యాయపోరాటంతో నియామకాలు పూర్తి చేశాం
- పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ బాట..కూకట్పల్లిలో 480 ఫ్లాట్లకు శంకుస్థాపన



**ప్రజా వాయిస్,హైదరాబాద్:** హిందూ, ముస్లిం అనే తేడా తనకు లేదని, తెలంగాణ యువత తనకు రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి అన్నారు. కుల, మతాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు కేవలం ఉద్యోగులుగా కాకుండా 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వాములుగా పనిచేయాలని సూచించారు.బంజారాహిల్స్లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్లో నిర్వహించిన తెలంగాణ మైనారిటీ ప్రతిభా సదస్సులో సీఎం పాల్గొన్నారు. గ్రూప్ 1, 2, 3, 4తో పాటు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన వారు, నీట్, ఐఐటీ, ఎన్ఐటీ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 782 మంది మైనారిటీ ప్రతిభావంతులను ఈ సందర్భంగా అభినందించారు.

**చదువుతో పాటు.. నైపుణ్యం ముఖ్యం**

చదువు ఒక్కటే సరిపోదని, దానికి నైపుణ్యాలను జోడిస్తే ప్రపంచమే అవకాశాల వేదికగా మారుతుందని సీఎం అన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తిచేసిన తర్వాత యువత స్కిల్స్పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లోనూ నైపుణ్యమున్న యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.యువతను ఉద్యోగ మార్కెట్కు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో

మిగతా 2లో

## రేగా కాంతారావు అరెస్ట్ అవాస్తవం

- సోషల్ మీడియాలో వైరల్.. పోలీసులు ఏమన్నారు?
- లైంగిక ఆరోపణల కేసులో అరెస్ట్ అంటూ ప్రచారం
- ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదు.. కేసు దర్యాప్తులోనే ఉంది: డీసీపీ శిల్పవల్లి
- తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని స్పష్టీకరణ

2 లో





## యూనిఫాం దిగింది.. మానవత్వం పైకొచ్చింది!

- బావిలోకి స్వయంగా దిగి మృత దేహాన్ని వెలికితీసిన ఎస్ఐ వెంకన్న
- పోలీస్ అంటే భయం కాదు... భరోసా అని చాటిన సేవాస్ఫూర్తి
- పోలీసులు కేవలం స్టేషన్ లోనే ఉండరు..
- ప్రజలు ఎక్కడ సమస్యలో ఉంటే అక్కడ ఉంటారు : సీఐ మల్లిఖార్జున రెడ్డి

2 లో

## ఆదేశాలు ఎవరివి? కూల్చివేతలు ఎవరివి?

- హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. కమిషనర్ ఏవీ రంగనాథ్పై సుమోటో ధిక్కరణ నోటీసులు
- కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉండగా కూల్చివేతలు ఎలా చేపట్టారని ప్రశ్న
- రెవెన్యూ అధికారులు ఆదేశాలు ఇవ్వలేదంటే.. హైడ్రా ఏ ప్రాతిపదికన కూల్చివేసింది?
- మేడ్చల్-మల్కాజిగిరిలో కూల్చివేతలపై సమగ్ర నివేదికకు ఆదేశం



## అమెరికాలో తెలంగాణ మంత్రికి షాక్

- భారీగా నగదు తీసుకెళ్లారంటూ ఇమ్మిగ్రేషన్ అధికారుల ఆరా.. గంటకుపైగా ప్రశ్నలు
- కుటుంబంతో కలిసి అమెరికా వెళ్లిన దక్షిణ తెలంగాణ మంత్రి
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వ్యవహారం
- ఇంత డబ్బు ఎందుకు.? నగదు మూలం, అవసరంపై అధికారుల ప్రశ్నలు
- మంత్రి కుటుంబంపై ఇప్పటికే పర్సంటేజీ ఆరోపణలు
- తాజా పరిణామంతో రాజకీయ వర్గాల్లో హాట్టాపిక్

2 లో



# నినాదాల నడుమ..
# వందేమాతరం తో ముగింపు

**మొదటి పేజీ తరువాయి**

సభలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.

**శాంతించండి.. కూర్చోండి**

పరిస్థితిని గమనించిన అమిత్ షా అధికారపక్ష సభ్యులకు శాంతించాలని, తమ స్థానాల్లో కూర్చోవాలని సూచించారు. అనంతరం ఎన్డీయే ఎంపీలు మౌనంగా తమ స్థానాల్లో కూర్చున్నారు. ప్రతిపక్షాల నిరసనల మధ్యే ప్రధాని నరేంద్ర మోదీ సభకు చేరుకున్నారు.

**వందేమాతరం తో ముగింపు**

సభలో నిరసనలు కొనసాగుతున్నప్పటికీ చివరగా 'వందేమాతరం' గీతాలాపన నిర్వహించారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ సభను, రాజ్యసభ చైర్మన్ రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో 19 రోజులుగా సాగిన వర్షాకాల సమావేశాలకు తెరపడింది.

**ప్రజా సమస్యలపై మరింత చర్చించాలి**

తదుపరి సమావేశాల్లో సభ్యులు మరింత బాధ్యతగా వ్యవహరించి ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజ్యసభ చైర్మన్ పిలుపునిచ్చారు. అయితే సమావేశాల చివరి రోజు కూడా నిరసనలు, నినాదాల మధ్యే ముగియడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# చక్రాలపై కలలు..
# విషాదంలో ముగిసిన ప్రయాణం

ప్రజా వాయిస్,ముంబాయి:సాహసం ఆమెకు ఊపిరి.. బైక్ ప్రయాణం ఆమెకు ఇష్టం.. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ కొత్త ప్రాంతాలను చుట్టిరావాలన్న కలతో బయలుదేరిన యువతి ప్రయాణం అర్ధంతరంగా ముగిసింది. ముంబైకి చెందిన 24 ఏళ్ల మహిళా బైకర్ రిద్ధి దివ్యేశ్ ఠక్కర్ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. స్నేహితులతో కలిసి సాగుతున్న బైక్ యాత్రలోనే మృత్యువు వెంటాడింది.



**ఘాట్‌లో ఘోరం..**

బుధవారం తెల్లవారుజామున బలోద్ జిల్లాలోని జాతీయ రహదారి 30పై మార్కటోలా ఘాట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. సుమారు 23 మంది మహిళా బైకర్ల బృందంతో రిద్ధి ముంబై నుంచి రాయ్‌పూర్ మీదుగా బస్తర్ ప్రాంతానికి బైక్ ట్రిప్ చేపట్టింది. బజాజ్ అవెంజర్‌పై ముందుకు సాగుతున్న ఆమెను ఉదయం 6 గంటల సమయంలో ఎదురుగా వచ్చిన భారీ వాహనం బలంగా ఢీకొట్టింది.

**ఢీకొట్టి.. ఆగకుండా వెళ్లిపోయి..**


ప్రమాదంలో రిద్ధి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే భారీ వాహనం ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. రక్తపు మడుగులో ఉన్న రిద్ధిని చూసిన తోటి బైకర్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే 112కు సమాచారం అందించి అంబులెన్స్ రప్పించారు. చరమా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.

**ఆస్పత్రికి చేరకముందే..**

రిద్ధి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ధామ్తరిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో సాహస యాత్రలో భాగంగా బయలుదేరిన యువతి జీవితం రోడ్డు ప్రమాదంలో విషాదాంతమైంది.

**పరారీలో డ్రైవర్..**

ప్రమాదానికి కారణమైన భారీ వాహనం, దాని డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. రహదారిపై ఉన్న సీసీ కెమెరాలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ వాహనాన్ని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. బైక్‌పై కలల యాత్రకు బయలుదేరిన రిద్ధి.. తిరిగి ఇంటికి చేరకుండానే మృత్యువు ఒడిలోకి చేరడం తోటి బైకర్లను తీవ్ర విషాదంలో ముంచింది.





# అమెరికాలో తెలంగాణ మంత్రికి షాక్


ప్రజా వాయిస్,హైదరాబాద్ డెస్క్: తెలంగాణకు చెందిన ఓ దక్షిణ తెలంగాణ మంత్రి అమెరికా పర్యటనలో ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రశ్నలతో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. కుటుంబ సభ్యులతో కలిసి రెండు వారాల క్రితం అమెరికా వెళ్లిన సదరు మంత్రిని అక్కడి విమానాశ్రయంలో భారీ మొత్తంలో నగదు తీసుకెళ్లిన అంశంపై అధికారులు గంటకుపైగా ప్రశ్నించినట్లు సమాచారం. ఇంత పెద్ద మొత్తంలో నగదు ఎందుకు తీసుకొచ్చారు. అంటూ ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. నగదు ఎక్కడి నుంచి వచ్చింది అమెరికాకు ఎందుకు తీసుకొచ్చారు దాని అవసరం ఏమిటి వంటి అంశాలపై ప్రశ్నలు సంధించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో సదరు మంత్రి కొంతసేపు ఇమ్మిగ్రేషన్ వద్దే ఉండాల్సి వచ్చిందన్న వార్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**రెండు వారాల తర్వాత బయటకు..**

కుటుంబంతో కలిసి అమెరికా వెళ్లిన సమయంలోనే ఈ ఘటన జరిగినట్లు సమాచారం. అయితే అప్పట్లో విషయం బయటకు రాకపోగా.. రెండు వారాల తర్వాత రాజకీయ వర్గాల్లో చర్చకు రావడం ఆసక్తికరంగా మారింది. అసలు ఎంత మొత్తం నగదు తీసుకెళ్లారు అధికారులు ఏం తేల్చారు ఎలాంటి వివరణ ఇచ్చారు అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**పర్సంటేజీ ఆరోపణల మధ్య..**

మరోవైపు సదరు మంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై తెలంగాణలో గతంలో పలు 'పర్సంటేజీ' ఆరోపణలు వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా ఎయిర్‌పోర్టులో నగదు వ్యవహారంపై వచ్చిన సమాచారం మరింత చర్చకు దారితీస్తోంది.అయితే ఇమ్మిగ్రేషన్ ఘటనపై అమెరికా అధికారుల నుంచి గానీ, సదరు మంత్రి నుంచి గానీ అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ప్రస్తుతం ప్రచారంలో ఉన్న అంశాలను అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. నిజంగా ఎంత నగదు ఉంది? ఎందుకు తీసుకెళ్లారు అధికారులు ఎందుకు అంతసేపు ప్రశ్నించారు అన్నదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.



## ప్రజల కోసం పరుగులు.. కుటుంబం కోసం కన్నీళ్లు..
# పోలీసుల 'బిఫర్కేషన్' కష్టం!

**మొదటి పేజీ తరువాయి**

వస్తోందని సిబ్బంది చెబుతున్నారు. తాము పనిచేస్తున్న కమిషనరేట్‌లోనే శాశ్వతంగా కొనసాగిస్తారా? లేదా భవిష్యత్‌లో మరో ప్రాంతానికి బదిలీ చేస్తారా? అనే దానిపై స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉద్యోగ జీవితంలో స్థిరత్వం లేకుండా పోతోందని అంటున్నారు.




**కుటుంబాలకు దూరంగా..**

కొత్త పోస్టింగుల కారణంగా పలువురు ఎస్ఐలు, కానిస్టేబుళ్లు కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోందని చెబుతున్నారు. కొందరు రోజూ సుమారు 60 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తూ విధులకు హాజరవుతున్నారని సమాచారం. తల్లిదండ్రులు, భార్య, పిల్లల బాగోగులను చూసుకోవడానికి సమయం లేకుండా పోతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధుల్లో ఒత్తిడి ఒకవైపు.. సుదీర్ఘ ప్రయాణాలు మరోవైపు తమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు.

**బదిలీల్లో ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్**

శాంతిభద్రతలు, లా అండ్ ఆర్డర్, మానవ అక్రమ రవాణా నియంత్రణ తదితర కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజల భద్రత కోసం పనిచేస్తున్న తమకు కనీసం బదిలీల సమయంలో ఆప్షన్ ఇచ్చే అవకాశం కల్పించాలని పోలీస్ సిబ్బంది కోరుతున్నారు. కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పోస్టింగులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో జీఓ నంబర్ 317 ద్వారా ఉద్యోగులకు ఆప్షన్ ఇచ్చిన విధానాన్ని గుర్తుచేస్తున్న సిబ్బంది.. ప్రస్తుతం అలాంటి అవకాశం కూడా లేకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని అంటున్నారు.

**చట్టపరమైన మార్గాలపైనా ఆందోళన**

'ఆర్డర్ టు సర్వ్' విధానంతో తమకు తాత్కాలిక పోస్టింగ్ మాత్రమే కల్పిస్తున్నారని, దీనిపై భవిష్యత్‌లో తమకు ఎలాంటి హక్కులు ఉంటాయో స్పష్టత లేదని కొందరు పోలీసు సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వద్ద తమ సమస్యలను చెప్పుకునే పరిస్థితి లేకపోవడంతో పాటు.. న్యాయపరంగా ముందుకెళ్లే విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.ప్రజల కోసం నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది కుటుంబ సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, బిఫర్కేషన్ ప్రక్రియలో పారదర్శకమైన విధానాన్ని అనుసరించాలని, శాశ్వత పోస్టింగ్‌లు, బదిలీలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఎస్ఐలు, కానిస్టేబుళ్లు కోరుతున్నారు.

# ఆదేశాలు ఎవరివి?
# కూల్చివేతలు ఎవరివి?

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** మల్కాజిగిరి పరిధిలో కూల్చివేతల వ్యవహారంపై హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాణి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పరిధిలో కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై సుమోటోగా కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించి నోటీసులు జారీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని సర్వే నంబర్లు 194/1, 211లో వాణి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెందిన ప్లాట్ల కాంపౌండ్‌లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జులై 18న హైడ్రా కూల్చివేసిందంటూ పీచర లింగారావుతో పాటు మరో ఆరుగురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు.

**'ఆదేశాలు ఇవ్వలేదంటే.. కూల్చివేతలు ఎలా?'**

విచారణ సందర్భంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి, తిరుమలగిరి తహసీల్దార్లు కోర్టుకు హాజరయ్యారు. కూల్చివేతలకు తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కూల్చివేతల సమయంలో రెవెన్యూ అధికారులు అక్కడ లేరని, రికార్డుల్లో ఉన్న కొన్ని సంతకాలు సంబంధిత సర్వే నంబర్లకు చెందినవి కావని కోర్టుకు వివరించారు.దీంతో రెవెన్యూ అధికారులు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని చెబుతున్నప్పుడు.. ఏ ప్రాతిపదికన కూల్చివేతలు చేపట్టారని హైడ్రాను హైకోర్టు ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్న సమయంలో కూల్చివేతలు చేపట్టడం ప్రాథమికంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని వ్యాఖ్యానించింది.



**'చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు'**

హైడ్రా తరఫు న్యాయవాది జనరల్ ల్యాండ్ రిజిస్టర్ నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం చర్యలు తీసుకున్నట్లు కోర్టుకు వివరించారు. అయితే సరైన రికార్డులు, అధికారిక ఆదేశాలను పరిశీలించకుండా కూల్చివేతలు చేపట్టడంపై న్యాయస్థానం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.కూల్చివేతల విషయంలో అధికారుల మధ్య స్పష్టత లేకపోవడంపై జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారులు కోర్టుకు వచ్చి కూల్చివేతలకు తాము ఆదేశాలు ఇవ్వలేదని వివరణ ఇవ్వాల్సి వస్తోందని.. దీనివల్ల విలువైన కోర్టు సమయం వృథా అవుతోందని పేర్కొన్నారు. ★చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టానుసారంగా వ్యవహరించరాదని★ హైకోర్టు స్పష్టం చేసింది.

**కమిషనర్‌పై సుమోటో ధిక్కరణ**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో హైడ్రా పరిధిలో సుమారు 30 నుంచి 40 వరకు కూల్చివేతలు జరిగినట్లు విచారణ సందర్భంగా వెల్లడైంది. కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా కూల్చివేతలు జరిగాయన్న అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న హైకోర్టు.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై సుమోటో కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేయాలని సూచించింది.

# రేగా కాంతారావు అరెస్ట్ అవాస్తవం

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అరెస్ట్ అయ్యారంటూ సోషల్ మీడియాలో ఒక్కసారిగా ప్రచారం ఊపందుకుంది. లైంగిక ఆరోపణలకు సంబంధించి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారంటూ పోస్టులు, మెసేజ్‌లు వైరల్‌గా మారాయి. దీంతో రాజకీయ వర్గాల్లోనూ చర్చ మొదలైంది.అయితే ఈ ప్రచారానికి పోలీసులు తెరదించారు. రేగా కాంతారావును ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదని ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి స్పష్టం చేశారు. ఆయనపై నమోదైన కేసు ప్రస్తుతం విచారణలోనే ఉందని తెలిపారు.

**వైరల్ ప్రచారానికి బ్రేక్**

రేగా కాంతారావు అరెస్ట్ అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని డీసీపీ స్పష్టం చేయడంతో వైరల్ అవుతున్న సమాచారంపై క్లారిటీ వచ్చింది. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్ధారణకు రావద్దని పోలీసులు సూచిస్తున్నారు.

**పోలీసుల పేరుతోనూ ప్రచారం.?**

కేసు నమోదైన నేపథ్యంలో వివిధ రకాల సమాచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అందులో భాగంగానే రేగా



కాంతారావును అరెస్ట్ చేశారంటూ ప్రచారం జరిగినట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా పోలీసులు మాత్రం అరెస్ట్ జరగలేదని తేల్చిచెప్పారు.

**దర్యాప్తు తర్వాతే తదుపరి చర్యలు**

ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉందని డీసీపీ శిల్పవల్లి వెల్లడించారు. దర్యాప్తులో వెలుగు చూసే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. అప్పటివరకు సోషల్ మీడియాలో వచ్చే నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మొద్దని ప్రజలకు సూచించారు.అరెస్ట్ వార్తకు పోలీసులే చెక్ పెట్టడంతో.. రేగా కాంతారావు అరెస్ట్‌పై సాగుతున్న సోషల్ మీడియా ప్రచారానికి తెరపడింది.



# హిందూ,ముస్లిం భేదం లేదు..

**మొదటి పేజీ తరువాయి**

ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని, పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొచ్చామని వెల్లడించారు. "నైపుణ్యం ఉంటే భవిష్యత్తే మారుతుంది" అని సీఎం స్పష్టం చేశారు.

**మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు**

మైనారిటీలకు అమల్లో ఉన్న 4 శాతం రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరిగినా అవి ఫలించలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా రిజర్వేషన్లను తొలగించడం సాధ్యం కాలేదన్నారు. ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా మైనారిటీ కుటుంబాలు గణనీయంగా లబ్ధి పొందుతున్నాయని చెప్పారు.

**ఉద్యోగ నియామకాల్లో ప్రక్షాళన**

గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు సక్రమంగా జరగలేదని సీఎం విమర్శించారు. గ్రూప్–1 పరీక్ష పేపర్ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అర్హత కలిగిన నిపుణులకు బదులుగా అనామకులను నియమించారని ఆరోపించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూపీఎస్సీ చైర్మన్‌తో పాటు నిపుణులతో సంప్రదింపులు జరిపి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని తెలిపారు. నియామకాలను అడ్డుకునేందుకు అనేక అవరోధాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదని, హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు న్యాయపోరాటం చేసి నియామకాలను పూర్తి చేశామని సీఎం వివరించారు.

**పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ టవర్లు**

నగర పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం మరో అడుగు వేసింది. కూకట్‌పల్లిలో నిర్మించనున్న 'ఇందిరమ్మ ఎల్ఐజీ టవర్స్'కు సీఎం రేవంత్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో నాలుగు టవర్లను నిర్మించి 480 ఫ్లాట్లు అందించనున్నారు. ఒక్కో ఫ్లాట్ 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనుండగా, నిర్మాణానికి రూ.43.20 కోట్లు ఖర్చు చేయనున్నారు.క్యూఆర్ పరిధిలో తొలి దశలో 16 నియోజకవర్గాల్లో 7,340 ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించి వచ్చే ఏడాది ఆగస్టులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీజీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షుడు మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# యూనిఫాం దిగింది.. మానవత్వం పైకొచ్చింది!

చేవెళ్ల (ప్రజావాయిస్ ):ప్రమాదం ఉందని వెనక్కి తగ్గలేదు..హోదా ఉందని దూరంగా నిలబడలేదు..ఇది నా పని కాదు అని అస్సలు తప్పించుకోలేదు.ఎందుకంటే..ప్రజల కోసం నిలబడటమే పోలీసింగ్..మరణించిన వ్యక్తికి సైతం గౌరవం కల్పించడమే పోలీసింగ్..అంటూ ఎస్ఐ నిమ్మల వెంకన్న కొత్త నిర్వచనం చాటారు. వివరాల్లోకి వెళితే...మొయినాబాద్ మండలం కాశీంబౌలి రెవెన్యూలోని (సర్వే నెంబర్ 112)మహేందర్ రెడ్డి వ్యవసాయ పొలం వద్దగల భావిలో గుర్తుతెలియని వ్యక్తి (దాదాపు 35సంవత్సరాలు)మృతదేహం ఉన్మ విషయాన్ని రైతులు గురువారం మొయినాబాద్ సీఐకి సమాచారం అందించారు.ఎస్ఐ వెంకన్న సీఐ ఆదేశానుసారం హుటాహుటిన ఘటనస్థలికి చేరుకున్నారు.పరిస్థితిని గమనించిన ఆయన ప్రజలు ప్రత్యక్షంగా సహకరించకపోయినా,కాశీంబౌలి సర్పంచ్ రాజేందర్ రెడ్డి,ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,కానిస్టేబుల్ విజయ్ సహాయంతో , ఇతరుల కోసం ఎదురుచూడకుండా స్వయంగా బావిలోకి దిగి మృతదేహాన్ని బయటకు తీశారు.ఒక అధికారి బావిలోకి దిగడం చిన్న విషయం కావచ్చు..కానీ ఆ దృశ్యం ప్రజలకు ఇచ్చిన సందేశం మాత్రం చాలా పెద్దది.ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే పోలీస్.. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తికి సైతం గౌరవం దక్కేలా బాధ్యతగా వ్యవహరించడం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఎస్ఐ వెంకన్న చూపిన ఈ సేవాస్ఫూర్తి పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచేలా ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.పోలీసులంటే కేవలం విధులు నిర్వహించడం, కేసులు నమోదు చేయడం, శాంతిభద్రతలు కాపాడటమే కాదు..ప్రజలు ఎక్కడ సమస్యలో ఉంటే అక్కడ ఉంటారని సీఐ మల్లిఖార్జున్ రెడ్డి తెలిపారు.ఘటన స్థలానికి చేరుకున్న వారిలో డీసీపీ యోగేష్ గౌతమ్,ఏసీపీ కిషన్ గౌడ్ లున్నారు.అనంతరం మృతుడి వివరాలు తెలియాల్సి ఉండగా, ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఉస్మానియా ఆసుపత్రికి తరలించి మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.



# రంగారెడ్డి నగర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన

- రూ.30 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు
  మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన

**ప్రజావాయిస్/కుత్బుల్లాపూర్** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని రంగారెడ్డి నగర్ కాలనీ లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రోడ్ల సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతోందన్నారు.నియోజకవర్గంలోని కాలనీలు, బస్తీలలో రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య అందించడమే లక్ష్యం

- తెల్లాపూర్ లో రూ 48 కోట్లతో ఆధునిక ప్రభుత్వ పాఠశాల నిర్మాణం 17న భూమిపూజ
- ఎకరా స్థలంలో కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు ప్రజావాయిస్** పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా తెల్లాపూర్‌లో రూ.48 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ (CURE) పరిధిలోని తెల్లాపూర్‌లో ఎకరా విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలలో ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్యాబోధన అందించనున్నట్లు వెల్లడించారు.గురువారం వివిధ శాఖల అధికారులతో కలిసి పాఠశాల నిర్మించనున్న తెల్లాపూర్‌లోని సర్వే నంబర్ 323, గద్దర్ విగ్రహం వెనుక ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, నిర్మాణ ప్రణాళిక తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ విద్య అందించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి సమానమైన, నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని అన్నారు.ఒకే ప్రాంగణంలో ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అందించడం ద్వారా విద్యార్థులకు నిరంతర విద్యా వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను పాఠశాలలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.విశాలమైన ఆటస్థలాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సమృద్ధిగా పుస్తకాలతో లైబ్రరీలు, ఇతర ఆధునిక విద్యా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత వంటి అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయనున్నట్లు చెప్పారు.పెరుగుతున్న జనాభా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తెల్లాపూర్ ప్రాంతంలో ఆధునిక ప్రభుత్వ పాఠశాల అవసరం ఉందని, ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే పరిసర ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.ఆగస్టు 17న నూతన ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెల్లడించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు.తెల్లాపూర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ పాఠశాల భవిష్యత్ తరాలకు విద్యా కేంద్రంగా నిలవడంతో పాటు, ప్రభుత్వ విద్యా రంగంలో నూతన ప్రమాణాలకు నాంది పలుకుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంపూర్ పోలీసు స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

- నేర నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి
- రౌడీ షీటర్ల హిస్టరీ పై ప్రత్యేక నిఘా సీపీ.

**ప్రజా వాయిస్ శ్రీరాంపూర్**. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా గురువారం మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన పరిశుభ్రతతో పాటు వివిధ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని సూచించారు.స్టేషన్లో 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న కేసులు, నిందితుల అరెస్టులు, పెండింగ్ కేసులు, వాటి కారణాలను ఇన్స్పెక్టర్ అశోక్, ఎస్ఐ సంతోష్ ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.సీసీటీఎన్ఎస్లో వివరాల నమోదు, రికార్డుల అప్లోడ్ ప్రక్రియను సమీక్షించారు. బ్లూకోట్స్ సిబ్బంది, కోర్టు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారి విధులపై ఆరా తీశారు.కనిపించేలా పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి సారించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీపీ స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవాలని ఆదేశించారు. సిబ్బంది సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తనిఖీలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల అశోక్ . సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట

- జవాన్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ ఐడీ కార్డుల పంపిణీ
- చైర్మన్ జాము రవి, కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**ప్రజా వాయిస్/మేడ్చల్ జిల్లా:** మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జవాన్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ జాము రవి ప్రత్యేక చొరవతో, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అధ్యక్షతన, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బందికి సామాజిక భద్రత, భవిష్యత్ ప్రయోజనాలు అందేలా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించడంతో పాటు, వాటికి సంబంధించిన ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జాము రవి మాట్లాడుతూ...... మున్సిపాలిటీ అభివృద్ధిలో పారిశుద్ధ్య, పబ్లిక్ హెల్త్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. సిబ్బందికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, భద్రతా ప్రయోజనాలు అందేలా చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ...... మున్సిపల్ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని, వారి సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్, మోహన్ సింగ్, కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అర్షద్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఈఎస్ఐ, పీఎఫ్ ఐడీ కార్డులను అందజేయడంపై మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. తమ భద్రత, సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్న చైర్మన్ జాము రవి, కమిషనర్ వెంకట గోపాల్లకు కృతజ్ఞతలు తెలిపారు.







# త్రాగునీటిలో మురికి నీరు.. శుద్ధి చేసి అందించాలి!

- కలుషిత నీటితో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్

**ప్రజా వాయిస్ గోదావరిఖని** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామలో సరఫరా అవుతున్న త్రాగునీరు అత్యంత కలుషితంగా వస్తోందని, అధికారులు తక్షణమే స్పందించి శుద్ధి చేసిన నీటిని అందించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ ద్వారా సరఫరా అవుతున్న నీరు మురికిగా రావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీటిని తాగడం వల్ల ప్రజలు రకరకాల రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా, ఈ తీవ్రమైన సమస్యపై స్థానిక గౌరవ కార్పొరేటర్ వెంటనే స్పందించాలని కోరారు. సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, డివిజన్ ప్రజలకు కలుషిత నీరు సరఫరా కాకుండా శాశ్వత పరిష్కారం చూపేలా చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చెర్లపాలెం మ్యాథ్స్ టీచర్ని విధుల్లో నుంచి తొలగించాలి

- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు

**ప్రజా వాయిస్ తొర్రూర్** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీ.ఎచ్.ఎస్ చర్లపాలెం మ్యాస్ టీచర్ కరుణాకర్ రెడ్డి విధుల నుంచి తొలగించాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేస్తూ డీఈవో కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జడ్పీహెచ్ఎస్ చర్లపాలెం పాఠశాలలో మ్యాథ్స్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న కర్ణాకర్ రెడ్డి సర్ పాఠశాలకు హాజరవుతూ తరగతి గదులకు హాజరు అవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విద్యార్థులకు బోధిస్తున్నటువంటి పాఠాలు విద్యార్థులకు సరిగా అర్థం కాక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు అర్థం కావడం లేదని విద్యార్థులు ఉపాధ్యాయుడికి విన్నవిస్తే ఆ ఉపాధ్యాయుడు విద్యార్థులపై చేయి చేసుకోవడం లాంటివి చేస్తున్నారని అన్నారు కంప్యూటర్ వర్క్ పేరిట తరగతులకు హాజరు కావడం లేదని అన్నారు కావున తక్షణమే ఆ ఉపాధ్యాయుడు పై సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ తో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్ , సింహాద్రి, జిల్లా నాయకులు వంశీ,విక్రమ్, తదితరులు పాల్గొన్నారు



# ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**ప్రజా వాయిస్ ములుగు జిల్లా, ఆగస్టు 13:/** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగులో నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ, బ్రహ్మాకుమారి సమాజం ములుగు, నర్సంపేట శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: ప్రొఫెసర్ కొప్పుల మల్లేశం.**

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని సూచించారు. బ్రహ్మాకుమారి సమాజం నర్సంపేట శాఖ ఇంచార్జి బ్రహ్మాకుమారి శివజ్యోతి మాట్లాడుతూ..... మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక, సామాజిక సమస్యలు తలెత్తుతాయని వివరించారు. యువతకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.




**మంచి ఆలోచనలు, అలవాట్లతో వ్యసనాలకు దూరం: బ్రహ్మాకుమారి సుజాత.**

బ్రహ్మాకుమారి సమాజం ములుగు శాఖ ఇంచార్జి బ్రహ్మాకుమారి సుజాత మాట్లాడుతూ..... విద్యార్థులు సానుకూల ఆలోచనలు, మంచి అలవాట్లు, ఆధ్యాత్మిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని కోరారు. యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డా. అనిల్ కుమార్ మాట్లాడుతూ..... విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం, కలిగి ఉండటం, విక్రయించడం, ప్రోత్సహించడం వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. "డ్రగ్స్‌కు నో చెప్పి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

**యువతను వ్యసనాల నుంచి కాపాడాలి: డా. బి. బాలయ్య.**

వైస్ ప్రిన్సిపాల్ డా. బి. బాలయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువతను వ్యసనాల నుంచి కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో సుమారు 70 మంది విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



## చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి

- చెట్లు అనేక జీవులకు నివాసం కల్పిస్తాయి
- చెట్ల వలన వర్షాలు పడతాయి
- హరితహారం చెట్లను నటిన సర్పంచ్ వెంకటేష్ ఉపసర్పంచ్ నాగ ముని

**ప్రజా వాయిస్.. వనపర్తి** వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల పరిధిలోని సంపత్ రావు పల్లి గ్రామంలో గురువారం నాడు హరితహారం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ వెంకటేష్ ఉపసర్పంచ్ నాగ మునిపంచాయతీ కార్యదర్శి స్వప్న గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెట్లను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ చెట్లు మన ప్రాణాలకు భూమికి ఎంతో ముఖ్యమైనవి అని అన్నారు. చెట్లు ప్రకృతికి ఎంతో అందానిస్తాయని చెట్లు అనేక జీవులకు నివాసం కల్పిస్తాయని వేసవికాలంలో చెట్లు మనకు నీడని ఇస్తాయని అన్నారు. చెట్లు గాలిని శుభ్రపరుస్తాయి చెట్లు కార్బన్ డై ఆక్సైడ్ తీసుకుని మనకు ఆక్సిజన్ ఇస్తాయి చెట్ల వలన వర్షాలు కూడా పడతాయని అందుకోసమే ప్రతి ఒక్కరు చెట్లను నట్టుకుని కాపాడుకోవాలని వారు అన్నారు. చెట్లు పర్యావరణాన్ని రక్షిస్తాయి మనము చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల కోసం హోంగార్డుపై కక్ష సాధింప....?

- గత రెండున్నర సంవత్సరాల కాలంలో పంచాయతీకి మంత్రి ఎన్ని నిధులు ఇచ్చారు....?
- మండల కేంద్రంలో ఎన్ని లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి
- మంత్రి నిధులు ఇవ్వడు.... స్వచ్ఛందంగా చేసేవాడిని చేయనివ్వడు
- ఇదేం రాజకీయ కక్షలు



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** రాజకీయ అవసరాల కోసం సామాన్య ఉద్యోగులపై కూడా అధికార పార్టీ నేతల ఒత్తిడితో జిల్లా అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. దీనికి నిదర్శనమే మంత్రి దామోదర్ రాజు నరసింహ సొంత గ్రామమైన పుల్కల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ గెలవడంతో జీర్ణించుకోలేక అతను ఎన్నికల సమయంలో కాదు అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో ఆయా ప్రదేశాల్లో ఉన్న ఫోటోలను తీసి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అతనిపై చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకొచ్చారు. ఇది సాక్షాత్తు జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ చేసిన ఘనకార్యం. ఆయన కూడా అధికార పార్టీకి తొత్తుగా మారి ఇప్పటివరకు 18 తప్పుడు కేసులు నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాంటప్పుడు ఆ సీఐపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు ఎస్పీ చెప్పవలసిన బాధ్యత ఉంది. వివరాల్లోకి పోతే మండల కేంద్రమైన పుల్కల్ గ్రామానికి చెందిన లావణ్య సర్పంచ్ గా గెలుపొందింది. ఆమె 24 గంటల్లో అందుబాటులో ఉన్న అభివృద్ధి పనులను పర్యవేక్షించడం ఒక మహిళకు సాధ్యం కాదు. ఎందుకంటే ఎప్పుడు ఎవరు తాగి వస్తారో ఎప్పుడు ఎలా మాట్లాడుతారో తెలియదు కాబట్టి. ఆమెకు తోడుగా మామూలు ఒక హోంగార్డు గా పనిచేస్తున్న కృష్ణారెడ్డి అనే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీతో పాటు జోగిపేట సిఐ ఒక టార్గెట్ గా చేసుకొని ఎలగైనా ఆయనను అతను ప్రస్తుతం పని చేస్తున్న ప్రదేశం నుంచి ఇతర ప్రాంతానికి బదిలీ చేస్తే గ్రామానికి రాకుండా ఉంటాడని కాంగ్రెస్ నాయకులు భావించారు. కానీ విచిత్రం ఏంటంటే గ్రామ సేవ కోసం ప్రజల మెప్పు పొందాలన్న ఉద్దేశంతో అవసరమైతే తన ఉద్యోగానికి కూడా రాజీనామా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పడం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెంపపెట్టు లాంటిది. ఎందుకంటే గ్రామంలో అభివృద్ధి జరుగుతుంటే స్వాగతించాలి... అంతకంటే సహకరించకపోయినా మౌనంగా అయినా ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుంది. పంచాయతీ ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచిన రాష్ట్ర సీనియర్ మంత్రిగా క్యాబినెట్ హోదా కలిగిన వ్యక్తిగా ప్రత్యేకంగా పుల్కల్ పంచాయతీకి ఎన్ని నిధులు కేటాయించారు అనేది ఒక్కసారి బహిర్గతం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం గ్రౌండ్లో జరుగుతున్న అభివృద్ధి పనులు కేవలం కేంద్ర ప్రభుత్వం జార్ చేసిన నిధులతో పాటు ప్రస్తుతం ఉన్న సర్పంచ్ సొంత ఖర్చులతో చేస్తున్న పనులే కనిపిస్తున్నాయి. స్వచ్ఛందంగా పనులు చేస్తున్న సర్పంచ్ కి సహకరించవలసిన వాళ్లు పోల్స్ అధికారులను అడ్డం పెట్టుకొని అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే అది గ్రామానికి నష్టం. అలా చూస్తే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓ సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి సతీమణి ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొన్నది సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. మరి అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు. అంటే రాజకీయాలు అంటే సేవకు అంటే స్వార్థమే అన్నట... అయినప్పటికీ కృష్ణారెడ్డి మాట మాత్రం తాను అవసరమైతే పదవికి రాజీనామా చేస్తాను కానీ గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో వెనుకడుగు వేసేది లేదంటూ స్పష్టం చేశారు.

**ఎస్పీ కార్యాలయానికి అటాచ్**

పుల్కల్ గ్రామ చెందిన భర్త కృష్ణారెడ్డి రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ విడుదలవారీగా ( ఒకరోజు పని చేస్తే మరొక రోజు సెలవు ) పద్ధతిలో ఒకదున్న హోంగార్డ్ సిబ్బంది అంగీకారంతో పని చేసుకుంటున్నారు. దీన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగిపేట సిఐ ద్వారా ఆర్టీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ కృష్ణారెడ్డిని జిల్లా ఎస్పీ కార్యాలయానికి సిలిండర్ చేయాలని సిఫారసు చేసినట్లు తెలిసింది. వెనివెంటనే గత మూడు రోజుల క్రితం ఆర్టీవో అధికారులు జిల్లా కార్యాలయానికి కృష్ణారెడ్డిని సైలెన్డర్ చేశారు. దీంతో ఆయన జిల్లా ఎస్పీని కలిసి విషయాన్ని వివరించే ప్రయత్నం చేసిన ముఖ్యమంత్రి రావణ సందర్భంలో అవకాశం కుదరలేక ఎస్పీని కలవలేకపోయారు. రాజకీయ అవసరాల కోసం కిందిస్థాయి ఉద్యోగులను ఇలా ఇబ్బంది పెట్టడం మాత్రం సరైనది కాదని తోటి హోంగార్డు ఉద్యోగుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.



## గ్రామీణ, పట్టణ ప్రజలకి ఉపయోగ పడని పార్కులు ఎందుకు

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయండి
- కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్.

**ప్రజా వాయిస్ బెల్లంపల్లి** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించకుండా కొత్తగా అర్బన్ పార్కుల పేరుతో నిధులు ఖర్చు చేయడం కంటే, ఇప్పటికే ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో అధ్వానంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేయడం, తాగునీటి సమస్యను పరిష్కరించడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, ప్రభుత్వ ఆసుపత్రులు–పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై పాలకులు దృష్టి సారించాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నారు. బెల్లంపల్లి ప్రాంతం సింగరేణి కార్మికుల కృషితో అభివృద్ధి చెందిన ప్రాంతం. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అత్యవసరమైన పనులను పక్కనపెట్టి పార్కుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం సరైన నిర్ణయం కాదని కార్మిక సంఘాల ఐక్యవేదిక సూచిస్తుంది. ముందుగా ప్రజల సమస్యలు పరిష్కరించండి.. ఆ తర్వాత పార్కుల గురించి ఆలోచించండి" అనే డిమాండ్‌తో ప్రజా ప్రతినిధులు, అధికారులు బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో టీ.మని రామ్ సింగ్ (టీఎస్ టీయుసి ) రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి గని కార్మిక సంఘం (ఏస్ జీ కే ఏస్ ) రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్ ( ఏఐఎఫ్ టీయు) రాష్ట్ర కార్యదర్శి ఎం.పోచమల్లు, బెల్లంపల్లి మండల్ అధ్యక్షులు హరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి కృపతో భక్తులు ఆనందంగా ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాస పూజలు ప్రారంభం

**జిన్నారం ప్రజావాయిస్ :** వీరభద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అన్నారు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరన్నగూడెం వార్డులో కొలువైన ప్రసిద్ధ స్వయంభు పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శ్రావణమాస పూజా కార్యక్రమాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి రామ బ్రహ్మచారి, మాజీ మున్సిపల్ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. వీరభద్ర స్వామి కృపాకటాక్షాలతో భక్తులంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రావణమాసంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక చింతనతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు చక్రపాణి, కుమార్ గౌడ్, మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వతందారులు రాహుల్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, కర్ణం పంతులు వెంకన్న, మాజీ ధర్మకర్తలు అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్, పూజారి కృష్ణ, భజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు కోటేశ్వర్ గౌడ్, గ్రామ పెద్దలు అర్చకులు ఆలయ పర్యవేక్షకులు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎర్రబెల్లి పంచాయతీలో డీఎల్పీవో విచారణ

- మిర్యాలగూడ డీ ఎల్ పీ ఓ ఎం. రాఘవరావు
- గత నెల 10న సర్పంచ్ మధు, కార్యదర్శి మురళి నాయక్ లు పై అభియోగం
- గ్రామపంచాయతీ నిధులు కాజేసినట్లు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు
- క్యాష్ బుక్, ఏం బుక్కులు, గ్రామసభరికార్డులను సీజ్

**.ప్రజా వాయిస్/ నల్గొండ క్రైమ్:**నల్గొండ జిల్లా నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి సర్పంచ్ ఐతగోని మధు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగంపై మిర్యాలగూడ డీ ఎల్ పీ ఓ ఎం. రాఘవరావు గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు ఆర్టీఏ ద్వారా సేకరించిన సమాచారంతో గత నెల 10న సర్పంచ్ మధు, కార్యదర్శి మురళి నాయక్ లు అక్రమంగా నిధులు కాజేసినట్లు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. డిపిఓ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఐతగోని మధు కార్యదర్శి మురళి నాయక్ లతోపాటు ఫిర్యాదు చేసిన లకుమాల మధుబాబు ల నుంచి డిఎల్పిఓ స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రికార్డులను పరిశీలించి మినిట్స్, క్యాష్ బుక్, ఏం బుక్కులు, గ్రామసభరికార్డులను సీజ్ చేశామని పూర్తి విచారణ అనంతరం నివేదికను జిల్లా ఉన్నతాధికారు లకు అందజేస్తామన్నారు. విచారణలో కార్యదర్శి షహేరా సుల్తానా, ఉప సర్పంచ్ కందుకూరి నవీన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు....



## సాంఘిక సంక్షేమ హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- విద్యార్థుల ఆరోగ్యాలపై ఉన్నత అధికారులు శ్రద్ధ వహించాలి
- వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- తహసిల్దార్ మాధవికి వినతి పత్రం ఇచ్చిన బీఆర్ఎస్వి . యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు

**ప్రజా వాయిస్.. వనపర్తి** సాంఘిక సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తహసిల్దార్ మాధవికి గురువారం నాడు వినతిపత్రం ఇచ్చినట్లుబిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పరశురాం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని పూర్తిస్థాయిలో అన్ని వసతి గృహాలల్లో వర్కర్లను ఏర్పాటు చేయాలని వసతి గృహాల్లో పూర్తిస్థాయిలో ఉన్నత అధికారుల పర్యవేక్షణ చేయాలని తహసిల్దార్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. విద్యా సంవత్సరం పునః ప్రారంభం అయినప్పటి నుంచి నేటి వరకు కానీ ఇంకా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన వసతి గృహాల్లో అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాలు కురుస్తున్న సందర్భంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గృహాలందు శానిటైజ్ చేపించాలని విద్యార్థులను వ్యాధి కరమైన దోమల బారి నుంచి కాపాడాలని హాస్టల్ కిటికీలు మెయిన్ డోర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు దోమతెరలను ఏర్పాటు చేయాలని ఏఎన్ఎం లను హాస్టల్లో విజిట్ చేపించాలని కోరారు ఉన్నతాధికారులు స్పందించి కొల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాలని ఉన్నతాధికారులు సందర్శించి సమస్యల పరిష్కరించాలని అధికారులను కోరారులేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమం సంజయ్ ఉమామహేశ్వర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుa

## సింగరేణి బ్లాస్టింగ్ పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

- అన్ని ఇళ్లకు పరిహారం చెల్లించాల్సిందే.
- తాత్కాలిక నిర్మాణాలు, ఇళ్ల సర్వే పేరుతో అన్యాయం చేస్తే సహించేది లేదు-
- ఆర్జి -3 ఏరియాలో నిలిచిపోయిన సింగరేణి పనులు

**ప్రజా వాయిస్ రామగిరి** రామగిరి మండలంలోని ఆర్జి –3 పరిధిలో గల సింగరేణి ఓపెన్‌కాస్ట్ గని పనులను, బ్లాస్టింగ్‌ను ప్రభావిత గ్రామమైన నిర్వాసితులు గురువారం భారీ ఎత్తున అడ్డుకున్నారు. గనికి కూతవేటు దూరంలో (కేవలం 150 మీటర్ల పరిధిలో) ఉన్న తమ గ్రామానికి తీవ్ర నష్టం జరుగుతున్నా అధికారుల అలసత్వం వల్ల న్యాయమైన నష్టపరిహారం లభించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో బొగ్గు రవాణా వాహనాలు, క్రేన్లు, యంత్రాలను స్థానిక గ్రామస్తులు నిలిపివేసి నిరసన తెలిపారు.

**ఏళ్ల తరబడి సాగుతున్న అన్యాయం**

ఈ సందర్భంగా గ్రామ నిర్వాసిత నాయకులు మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా సింగరేణి మైనింగ్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. 2012 ప్రాంతంలో గ్రామ పంచాయతీ రికార్డులను అధికారులు సీజ్ చేసిన నాటి నుంచి నేటి వరకు గ్రామంలో ఎంతో మంది పిల్లలు పెద్దవారై, పెళ్లిళ్లు చేసుకుని కొత్త ఇళ్లు నిర్మించుకున్నారని తెలిపారు. సర్వే సమయంలో అధికారులు ఇళ్లకు శాశ్వత, తాత్కాలిక నంబర్లు కేటాయించి.. ఆ తర్వాత వచ్చిన నోటిఫికేషన్లు, ప్రిలిమినరీ డిక్లరేషన్ లో తాత్కాలిక ఇళ్లకు, కొన్ని పాత ఇళ్లకు నష్టపరిహారం వర్తించదని నిబంధనలు పెట్టడం దారుణమన్నారు





## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యవసర వైద్య సేవలలో 108, 102 అంబులెన్సులు

- ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్, ఈఎంఈ దుర్గాప్రసాద్

జా వాయిస్.. వనపర్తిఅపర సంజీవనిలుగా ప్రజలను ఆదు కుంటున్నాయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్, ఈఎంఈ దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలోని 108/102 అంబులెన్స వాహనాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, అందులో ఉన్న వైద్య పరికరాలు, మందులు, సౌకర్యాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జివికె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 అంబులెన్స్ సేవలు ప్రమాదాలు, అత్యవసర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న బాధితులకు వేగంగా స్పందిస్తూ సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు సురక్షితంగా తరలిస్తున్నాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అంబులెన్స్ పైలెట్ శివయ్య, ఈఎంటి రాము ఉన్నారు.

# ఒకరి అవసరానికి.. ప్రజల రోడ్డుకు గండి




- 18వ వార్డులో డ్రైనేజీ వివాదం
- సీసీ రోడ్డు ధ్వంసంపై తీవ్ర ఆరోపణలు
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్నా శుభ్రం చేయరా
- కాలువ పూడ్చివేత నుంచి పైప్ లైన్ మార్కింగ్ వరకు.. రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతోందంటున్న స్థానికులు
- అధికారుల మౌనంపై అనుమానాలు
- కలెక్టర్ జోక్యానికి డిమాండ్

**ప్రజా వాయిస్,మిర్యాలగూడ**. ప్రజల పన్నుల రూపంలో సమకూరిన నిధులతో నిర్మించిన మౌలిక వసతులు.. కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ధ్వంసమవుతున్నాయా.. ప్రజా అవసరాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం లభిస్తోందా..అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన పనులు కాంట్రాక్టర్ల ఇష్టానుసారం సాగుతున్నాయా..మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు విద్యానగర్ కాలనీలో చోటుచేసుకున్న పరిణామాలు ఇప్పుడు ఈ ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.సబ్‌జైలు ఎదురు వీధిలో ఏళ్లుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతుండగా, ఇప్పటికే ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురాకుండా, ప్రజాధనంతో నిర్మించిన సీసీ రోడ్డును ధ్వంసం చేసి కొత్తగా పైప్‌లైన్ వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆరోపిస్తున్నారు.ఒక వైపు ఉన్న డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం.. మరోవైపు గతంలో అధికారులు తవ్వించిన డ్రైనేజీ కాలువను పూడ్చివేయడం.. ఇప్పుడు కొత్త పైప్‌లైన్ కోసం సీసీ రోడ్డును పగులగొట్టడం.. వెరసి ప్రజాధనం ఏ విధంగా వినియోగమవుతోందన్న ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

### 15 ఏళ్లుగా డ్రైనేజీ సమస్య

విద్యానగర్ కాలనీ సబ్‌జైలు ఎదురు వీధిలో సుమారు 15 ఏళ్లుగా సరైన డ్రైనేజీ సౌకర్యం లేదని స్థానికులు చెబుతున్నారు. మురుగునీరు రహదారులపై నిలిచిపోవడంతో దోమలు, ఈగల బెడదతో పాటు పారిశుధ్య సమస్యలు తీవ్రంగా మారుతున్నాయని వాపోతున్నారు.సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సబ్‌కలెక్టర్ కార్యాలయం, నల్గొండ జిల్లా ప్రజావాణిలోనూ ఫిర్యాదులు చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో గతంలో అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువ తవ్వించినట్లు తెలిపారు.

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్నా.. నిర్వహణేది

ఇదే కాలనీలో ఇప్పటికే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఉండటం ఈ వివాదంలో అత్యంత కీలకమైన అంశంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ దానిని క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, మురుగు పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించడం, బ్లాకేజీలను తొలగించడం, అవసరమైన మరమ్మతులు చేపట్టడం వంటి నిర్వహణ చర్యలను అధికారులు చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.డ్రైనేజీ వ్యవస్థను జెట్టింగ్ యంత్రాలతో శుభ్రం చేసి, బ్లాకేజీలను తొలగిస్తే సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉన్నప్పటికీ.. ఆ దిశగా చర్యలు తీసుకోకుండా కొత్తగా రోడ్డు తవ్వి పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు.వ్యవస్థ ఉంది.. శుభ్రం చేయరు. కాలువ ఉంది.. పూడ్చేశారు. ఇప్పుడు సీసీ రోడ్డు ఉంది.. దానినీ పగులగొడుతున్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన మౌలిక వసతులను ముందుగా ఎందుకు నిర్వహించరు.. అంటూ కాలనీవాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.ఇప్పటికే ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఎందుకు పనిచేయడం లేదు..దానిని చివరిసారిగా ఎప్పుడు శుభ్రం చేశారు..నిర్వహణకు ఎంత నిధులు ఖర్చు చేశారు..ఎక్కడ బ్లాకేజీలు ఉన్నాయి..వాటిని తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు..వంటి వివరాలను మున్సిపల్ అధికారులు బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### తవ్విన కాలువను పూడ్చివేశారనే ఆరోపణ

అయితే, మున్సిపల్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న లావుడి శ్రీరామ్ ఏప్రిల్ 6న డోజర్‌ను తీసుకొచ్చి అధికారులు తవ్వించిన డ్రైనేజీ కాలువను మట్టితో పూడ్చివేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై ప్రశ్నించిన కాలనీవాసులను బెదిరింపులకు గురిచేశారని కూడా ఆరోపణలు చేస్తున్నారు..అధికారులు ప్రజా అవసరాల కోసం తవ్వించిన కాలువను తిరిగి పూడ్చివేయడానికి ఎవరి అనుమతి తీసుకున్నారు..ఆ కాలువను పూడ్చివేయాల్సిన అవసరం ఏమొచ్చింది..అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

### మళ్లీ రోడ్డుకు గండి.. పైప్ లైన్ కోసం తవ్వకాలు


ఇదిలా ఉండగా, తాజాగా అదే ప్రాంతంలో ప్రజాధనంతో నిర్మించిన సీసీ రోడ్డును గునపాలు, యంత్రాలతో పగులగొట్టి



పెద్ద గుంత తీసి పైప్‌లైన్ కోసం మార్కింగ్ చేయడం వివాదానికి దారితీసింది.ఇప్పటికే డ్రైనేజీ వ్యవస్థ ఉన్న ప్రాంతంలో దానిని శుభ్రం చేయకుండా, మరోవైపు గతంలో తవ్విన కాలువను పూడ్చివేసి, ఇప్పుడు మళ్లీ సీసీ రోడ్డును ధ్వంసం చేసి పైప్‌లైన్ వేయడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### 50 మీటర్ల కాలువతో శాశ్వత పరిష్కారం సాధ్యమేనా

సుమారు 50 మీటర్ల మేర ఓపెన్ డ్రైనేజీ కాలువ నిర్మిస్తే కాలనీ మొత్తానికి శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రతిపాదనను పరిశీలించకుండా ఒక నిర్దిష్ట వ్యక్తికి ప్రయోజనం చేకూరేలా పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ఎందుకని నిలదీస్తున్నారు.కృష్ణారెడ్డి, ఓంకారమ్మ, లలిత, భాగ్య, స్వాతి తదితరులు మాట్లాడుతూ..ఏళ్లుగా డ్రైనేజీ కోసం అడుగుతున్నాం. ఇప్పటికే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఉంది. దాన్ని శుభ్రం చేయకుండా కొత్త పైప్‌లైన్ ఎందుకు? 50 మీటర్ల కాలువ నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుంది. ప్రజల రోడ్డును




ఎందుకు పగులగొడుతున్నారు అని ప్రశ్నించారు.

### ఒకే సమస్యకు రెండుసార్లు ప్రజాధనం

ఇక్కడ మరో కీలకమైన ప్రశ్న తెరపైకి వస్తోంది. ఇప్పటికే ప్రజాధనంతో నిర్మించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించకుండా కొత్త పైప్‌లైన్ వేయడం ద్వారా ప్రభుత్వ నిధులు మళ్లీ ఖర్చవుతున్నాయా..నిర్మించిన సీసీ రోడ్డును ధ్వంసం చేసి తిరిగి పునరుద్ధరించాల్సి వస్తే ఆ అదనపు వ్యయాన్ని ఎవరు భరిస్తారు..ప్రజల డబ్బుతో నిర్మించిన వ్యవస్థను నిర్వహించకుండా, కొత్త పనుల పేరుతో మళ్లీ ప్రజాధనాన్ని ఖర్చు చేయడం సమంజసమేనా..అనే ప్రశ్నకు మున్సిపల్ యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### అధికారుల అనుమతి ఉందా

ప్రజా రహదారిపై నిర్మించిన సీసీ రోడ్డును ధ్వంసం చేయడానికి సంబంధిత విభాగం నుంచి అధికారిక అనుమతి తీసుకున్నారా.. తీసుకున్నట్లయితే ఏ నిబంధనల ప్రకారం అనుమతించారు..పైప్‌లైన్ ఎవరి అవసరం కోసం ఏర్పాటు చేస్తున్నారు.. పనికి మున్సిపల్ నిధులు వినియోగిస్తున్నారా..లేక ప్రైవేటు వ్యక్తి ఖర్చుతో జరుగుతున్నదా..రోడ్డును తిరిగి పునరుద్ధరించే బాధ్యత ఎవరిది..అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

### అధికారుల మౌనం మరిన్ని అనుమానాలకు తావు

ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులను సంప్రదించి వివరణ కోరేందుకు ప్రయత్నించినప్పటికీ స్పష్టమైన సమాధానం లభించలేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించకపోవడం వల్లే అనుమానాలు మరింత బలపడుతున్నాయని వారు అంటున్నారు.అయితే కాంట్రాక్టర్‌పై చేస్తున్న ఆరోపణలు, సీసీ రోడ్డు తవ్వకాలు, పైప్‌లైన్ ఏర్పాటు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలపై సంబంధిత అధికారులు అధికారికంగా వివరణ ఇవ్వాల్సి ఉంది. ఆరోపణలు వాస్తవమా..పనులకు అనుమతులు ఉన్నాయా..నిబంధనలు పాటించారా..అనే విషయాలు అధికారిక విచారణలోనే తేలాల్సి ఉంది.

### కలెక్టర్ జోక్యం తప్పనిసరి

ప్రజావాణిలో Grievance ID: DNALG 15062600013తో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.సీసీ రోడ్డు ధ్వంసం, గతంలో తవ్విన డ్రైనేజీ కాలువ పూడ్చివేత, ఇప్పటికే ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్వహణలో నిర్లక్ష్యం, కొత్త పైప్‌లైన్ అవసరం, పనులకు సంబంధించిన అనుమతులు, అంచనాలు, నిధుల వినియోగం, కాంట్రాక్టర్ పాత్ర.. ఇలా మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.అదే సమయంలో ఇప్పటికే ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని శాస్త్రీయంగా పరిశీలించి, అవసరమైన చోట్ల శుభ్రం చేసి, బ్లాకేజీలను తొలగించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. అవసరమైతే సుమారు 50 మీటర్ల మేర శాశ్వత డ్రైనేజీ కాలువ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజాధనం వినియోగంలో పారదర్శకత, ప్రజా ప్రయోజనం, అధికారుల జవాబుదారీతనం తప్పనిసరి. ఇప్పటికే ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకుండా కొత్త పనుల పేరుతో రోడ్లను ధ్వంసం చేయడం జరిగితే.. అది కేవలం డ్రైనేజీ సమస్య కాదు, ప్రజాధనం వినియోగంపై తలెత్తుతున్న తీవ్రమైన ప్రశ్న. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

# జాతీయ జెండాలతో నిజాంపేటలో భారీ ర్యాలీ

- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి
- దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ పురవీధుల్లో సాగిన ర్యాలీ

**ప్రజా వాయిస్, నిజాంపేట్:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మండల కేంద్రంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలనే నినాదంతో బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. జాతీయ జెండాలను చేతబట్టి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడ సంగప్ప, బీజేపీ మండల ప్రభారి పట్నం మాణిక్యం, నిజాంపేట్ మండల మాజీ అధ్యక్షుడు పుట్టి కాశీనాథ్, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు చిలుక అంజి, బీజేవైఎం ఖేడ్ కన్వీనర్ సాయి, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్, నాయకులు సాగునాకర్, లోకేష్, రాములు, అజయ్, అనిల్, కిష్టయ్య, హనుమంత్, మల్లేశం, యాకూబ్, దుర్గాప్రసాద్, ఉండ్రికం తదితరులతో పాటు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలీసుల కనుసైగల్లో అక్రమ మట్టి ఇసుక దందా

- ఏం చేసుకుంటారో చేసుకోండి... సిఐ కి చెప్తారా...?
- అందర్నీ చూసుకుంటున్నాం మీరు రాసిన మాకేం కాదు
- మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫీ

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** అందోల్ నియోజకవర్గంలో అక్రమ మట్టి, ఇసుక దందా పోలీసుల కనుసైగల్ లోనే నడుస్తుందని స్పష్టంగా అర్థమవుతుంది. రాత్రింబవళ్లు అని తేడా లేకుండా ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని తాడ్దాన్ పల్లి, అందోల్ శివారులోని పలు ప్రాంతాల నుంచి డంపర్లో భారీగా అక్రమట్టి నీ తరలిస్తున్నారు. ఈ విషయంపై ఎవరైనా మీడియా ప్రతినిధులు పోలీసులకు గాని, మైనింగ్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇస్తే వ్యాపారులు మాత్రం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి... మీరు రాసిన మాకేం కాదు అన్న ధోరణితో మట్టి వ్యాపారులు అడ్డు అదుపు లేకుండా దర్జాగామట్టిని ఇస్తున్నారు. ఇందుకు మట్టి వ్యాపారులు నెల వారీగా పోలీస్ సర్కిల్ పరిధిలోని వివిధ అధికారులకు నెలవారి మామూలు ఇవ్వడంతో పాటు కిందిస్థాయి సిబ్బందికి సైతం మామూలు ఇస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మీడియా ప్రతినిధులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న డంపర్లను అడ్డుకుంటే ఏమైనా చేసుకోండి అని వాహన డ్రైవరు దిగిపోతారు. పోలీసులకు గాని ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇచ్చిన ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం చూస్తే వారికి ఏ పాటీ మామూలు మడుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఒక తార్దన్ పల్లి గ్రామ శివారులో నుంచే ప్రతిరోజు 20 నుంచి 50 డంపర్ల వరకు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. అయినా రెవెన్యూ మైనింగ్ పోలీస్ అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఉన్నాయి. పలు సందర్భాల్లో వాహనాలు ప్రమాదాలకు గురైన సందర్భాలలో కూడా వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు లేనప్పటికీ పోలీసులు వారికి సహకరిస్తూ బయటకు పంపిస్తున్నారు. ఇలా పోలీస్ రెవెన్యూ అధికారులు అక్రమ మైనింగ్ వ్యాపాలకు దర్జాగా సహకరిస్తున్నారు అనేది బహిరంగ సత్యం. అదే గనక లేకుంటే పట్టపగలు మట్టిని, కంకర ను ఎలా తరలిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తార్దర్పల్లి శివారులో ఉన్న మైనింగ్ శాఖకు సంబంధించిన క్రషర్మెంట్ అసైన్మెంట్ భూమిలో ఉంది. ఆ భూమిలో ఇలాంటి తవ్వకాలు చేయడం చట్టవేరుద్ధాం. కానీ గత మూడున్నర ఏండ్లుగా అక్రమ తవ్వకాలు జరుపుతున్న అధికారులు మాత్రం స్పందించలేకపోతున్నారు.



# చిన్నమడుర్ లో పడావు పడిన పంట పొలాలు

- గోపి చెరువు కింద ఉన్న 300 ఎకరాలు సాగు నీరు లేక వరిపంట పెట్టని రైతులు
- పంట వెయ్యకుండా పక్కన పెట్టిన పొలాలను చూసి ఆవేదన చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి
- దేవాదుల రిజర్వాయర్ నుండి నీళ్లు విడుదల చెయ్యక వరి నాట్లు వెయ్య లేదని రైతుల వివరణ



**.ప్రజా వాయిస్/దేవరుప్పుల (జనగామ జిల్లా)**జనగామ జిల్లా: దేవరుప్పుల మండలం పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిన్నమాడుర్ నుండి రాంబోజీ గూడెం వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో రోడ్డు పక్కన గోపి చెరువు ఆయకట్టు కింద గల 300 ఎకరాల సాగు పొలాలు చెరువులో నీళ్లు లేక వానాకాలం పంటలు వెయ్యక పూర్తిగా పడావు పడ్డాయని రైతులు ఎర్రబెల్లితో వాపోయారు. గత పది సంవత్సరాలుగా నాట్లు వెయ్యకుండా ఉన్నది ఈ సంవత్సరంలోనే అని అన్నారు. మాకు వ్యవసాయం తప్ప ఇంకో ఆధారం లేదని ఎలాగైనా నవాబుపేట రిజర్వాయర్ నుండి నీళ్లు విడుదల చేయించి రైతులకు సహాయం అందించాలని ఎర్రబెల్లి ని కోరారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎండిపోయిన వాగును పరిశీలించి, పంట వేయకుండా ఖాళీగా ఉన్న పంట పొలాలను పరిశీలించి తెలంగాణలో అసమర్థ కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు, గత బిఆర్ఎస్ పాలనలో ఏటా నవాబుపేట రిజర్వాయర్ నింపి అక్కడి నుండి దేవరుప్పుల మండలంలోని గ్రామాల చెరువులు, కుంటలు, వాగుల మీద చెక్ డ్యామ్ నింపేవాళ్లమని అన్నారు. ప్రస్తుతం ఈ వర్షాకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.సాగు నీరు అందించే అవకాశం ఉన్న కూడా ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుంది. దీనివల్ల గ్రామాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఇలాగే రైతుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో పెద్దయెత్తున రైతులతో కలిసి నిరసనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బిఆర్ఎస్ నాయకులు, చిన్నమడుర్, రాంబోజి గూడెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# 10,814 కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా
- విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన విద్యాశాఖ మంత్రి పదవి కి రాజీనామా చేయాలి



**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా SFI రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే విధంగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు ఏళ్లుగా పేరుకుపోయాయని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు ₹10,814 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ముఖ్యంగా SC, ST, BC వర్గాలకు చెందిన సుమారు 14 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాలల్లోనే నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని . విద్యార్థులు తమ చదువుల కోసం అదనంగా ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసే ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలు, హాస్టళ్లలో విద్యార్థులపై పడుతున్న ఆర్థిక భారాన్ని కూడా ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని SFI నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్ ,బొజ్జ హేమంత్, చెన్నూరి సాయి కుమార్ , పవన్ కుమార్, సాల్మన్ రాజు , రాహుల్ , రేగుల భాను ప్రసాద్, మంద మణిదీప్ , రాజ్ ,కుమార్ ప్రశాంత్ ,సందీప్, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు



## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం
- ఎమ్మెల్యే KR నాగరాజు

**ప్రజా వాయిస్ హన్మకొండ** /హసన్ పర్తి హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని అమిత్ గార్డెన్స్ లో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరై గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్లోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని . ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని .స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము,55వ డివిజన్ అధ్యక్షులు గడ్డం అరుణ్,56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు,66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్,మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,pacs చైర్మెన్ గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు విసం సురేందర్ రెడ్డి,వెంకన్న,కనుపర్తి కిరణ్,రవి యాదవ్,నాయకులు, మహిళలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ప్రమాదాలను నివారిద్దాం!... మృత్యువును అడ్డుకుందాం!

- ఇవి ప్రమాదాలు కాదు... వ్యవస్థ చేస్తున్న హత్యలు

**ప్రజా వాయిస్, హుజూర్ నగర్,** ఆగష్టు13పొద్దున లేచి పనికి పోతే పిడికెడు మెతుకులు దొరుకుతాయని ఆశతో వ్యవసాయ పనులకు, ఇటుక బట్టీలకు , ఫ్యాక్టరీలకు వెళ్లే కూలీలకు దారిలోనే మృత్యువు ఎదురవుతోంది.రోజూ రూ.400 కూలీ కోసం వెళ్లే ఆడబిడ్డలు టైరు పేలి, ఆటో బోల్తా పడి రోడ్డున పడి చనిపోతున్నారు. కూలీలతో వెళ్లే ఆటోలు సురక్షితమా అంటే కానే కాదు ఇవి చక్రాలపై తిరిగే శవపేటికలు అని గట్టిగా చెప్పాలి. పరిమితికి మించి కూలీలను ఎక్కించడం, ట్రాలీ ఆటోల వాడకం, వేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఇవి ప్రమాదాలు కాదు మన వ్యవస్థ చేస్తున్న హత్యలు

### నిత్యం జరుగుతున్న ప్రమాదాలే నిలువెత్తు సాక్ష్యం

సంగారెడ్డి జిల్లాలో మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 7గురు చనిపోయారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద కూలీలతో వెళ్తున్న ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో 7గురు అక్కడికక్కడే చనిపోయారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద సమయంలో ఆటోలో 14 మంది ఉన్నారు. మృతులంతా కర్ణాటకలోని రాజగిరివాసులు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో జరిగిన ఘటన చూడండి. మిర్చి ఏరేందుకు ఉప్పరపల్లి తండా నుంచి బయలుదేరిన ట్రాలీ ఆటోలో 42 మంది కూలీలను కుక్కారు. అతివేగంతో ఆటో బోల్తా పడి కూలీలంతా చెల్లాచెదురుగా పడిపోయారు. అక్కడికక్కడే భుక్య సూక్య అనే వృద్ధుడు మృతి చెందాడు, 5 మంది పరిస్థితి విషమం, 33 మందికి ఎముకలు విరిగాయి. ఆస్పత్రిలో సిటీ స్కాన్ కూడా లేదు, ఆపరేషన్ థియేటర్ లేదు అని చెప్పి అందరినీ ఎంజీఎంకి తరలించారు. ఇదీ మన వ్యవస్థ!




చౌటుప్పల్ వద్ద బస్సు ఢీకొని ముగ్గురు కూలీ మహిళలు స్పాట్ డెడ్ – ఆటోలో 12 మంది ఉన్నారు. దాచేపల్లి వద్ద లారీ – ఆటో ఢీకొని 23 మంది కూలీలు ఉన్న ఆటోలో 5 గురు స్పాట్ డెడ్. మహబూబ్ నగర్ లో పోలీసులు వారిస్తున్నా వినకుండా లెక్కకు మించి కూలీలను కుక్కుతూనే ఉన్నారు

### ఈ ప్రమాదాలకు కారణం ఏమిటి?

ఓవర్ లోడింగ్ 7–10 మంది కెపాసిటీ ఉన్న ఆటోలో 20 నుంచి 50 మంది వరకు ఎక్కిస్తున్నారు. ఒక ఘటనలో 23 మంది కూలీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ట్రాలీ ఆటోలు సరుకు రవాణా కోసం ఉద్దేశించిన ట్రాలీ ఆటోలను మనుషుల రవాణాకు వాడుతున్నారు. వీటికి పట్టీలు, రాడ్లు ఉండవు, టైర్లు అరిగిపోయి ఉంటాయి.లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకపోవడం చాలా మంది డ్రైవర్లకు సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు, వాహనాలకు ఫిట్ నెస్ ఉండదు.వేగం, రోడ్డు పరిస్థితి తెల్లవారుజామున చీకట్లో, మట్టి రోడ్లలో వేగంగా వెళ్తూ సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి బోల్తా పడుతున్నాయి.

### ఈ హత్యలకు కారణం ఎవరు?

నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాల్సిన ఆర్టీవో శాఖ నిర్లక్ష్యమా? లేక పోలీసుల నిర్లక్ష్యమా?పట్టణాల్లో హెల్మెట్ లేకపోతే ఫైన్ వేసే పోలీసులు 50 మందితో పొలాల దగ్గరకు వెళ్తున్న ఆటోలను ఎందుకు ఆపరు?సరుకు రవాణాకు వాడాల్సిన ట్రాలీ ఆటోలకు నంబర్ ప్లేట్ ఉండదు, ఇన్సూరెన్స్ ఉండదు, ఫిట్ నెస్ ఉండదు. అయినా రోడ్డుపై తిరుగుతున్నాయి. తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ట్రాలీ ఆటోలను గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు, పునరావృత ఉల్లంఘనలకు పాల్పడే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### చట్టం ఏం చెబుతోంది?

మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం ఆటోలో డ్రైవర్ తో కలిపి 4+1 మంది మాత్రమే వెళ్లాలి. 10 మందికి మించి ఎక్కిస్తే అది నేరం. ఓవర్ లోడింగ్ కి రూ.20,000 ఫైన్, జైలు శిక్ష కూడా ఉంది. ప్రమాదం జరిగితే IPC 304A (నిర్లక్ష్యంతో మరణం) కింద కేసు నమోదవుతుంది.




## హఫీజ్ పేట్‌లో హోరెత్తిన తిరంగా యాత్ర

- జాతీయ జెండాలతో కదం తొక్కిన కాషాయ దళం
- దేశభక్తి స్ఫూర్తితో హర్ ఘర్ తిరంగా విజయవంతం

**ప్రజా వాయిస్,హఫీజ్‌పేట్:** జాతీయ జెండాలతో హఫీజ్‌పేట్ డివిజన్ హోరెత్తింది. 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన తిరంగా యాత్ర ఉత్సాహభరితంగా సాగింది. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాత్రలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.యాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హర్ ఘర్ తిరంగా కన్వీనర్ డాక్టర్ అజిత్‌కుమార్ సేనాపతి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, జాతీయ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. వికసిత్ భారత్–2047 లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.జాతీయ జెండాలు చేతబూని బీజేపీ శ్రేణులు నిర్వహించిన యాత్ర స్థానికులను ఆకట్టుకుంది. దేశభక్తి నినాదాలతో హఫీజ్‌పేట్ వీధులు మార్మోగాయి.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి, కలివెముల మనోహర్, నరసింహారావు, రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, రవిగౌడ్, శ్రీధర్‌రావు, ఆళ్ల వరప్రసాద్, పార్వతి, పవన్, సురేష్ కురుమ, జగన్‌గౌడ్, మారెళ్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో, రాజు యాదవ్, మోహన్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, రామ్‌రెడ్డి, రామచంద్ర యాదవ్, అశోక్ ముదిరాజ్, కృష్ణకాంత్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్ర ఆసుపత్రిలో బాలుడి మృతి .. బంధువుల ఆందోళన

- వైద్యం పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారు
- మృతికి కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలి
- ఆస్పత్రి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** హనుమకొండలోని శ్రీ చక్ర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బాలుడు మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి తీవ్ర కలకలం రేపింది. ఎటూర్ నాగారం–శంకర్‌పల్లి గ్రామానికి చెందిన ఓ బాలుడు అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అయితే చికిత్స సమయంలో బాలుడి పరిస్థితి విషమించి మృతి చెందాడని, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. వైద్యం పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బాలుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాలుడి మృతికి కారణమైన అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.





## పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించేలా సీఎం దృష్టికి తీసుకెళ్లాలి

- నాడు సాక్ష్యంగా ఉన్న నేటి ఎమ్మెల్యే రేవూరి చొరవ చూపాలి
- ఇంగిలి వీరేష్ రావు డిమాండ్

**ప్రజా వాయిస్ హన్మకొండ** /పరకాల పరకాలను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల డిమాండ్‌ను స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకుని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని యువ నాయకుడు ఇంగిలి వీరేష్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న ముఖ్యమంత్రి అధికారిక పర్యటన నిమిత్తం పరకాలకు వస్తున్న నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా ఇంగిలి వీరేష్ రావు మాట్లాడుతూ, గతంలో 2016లో రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో (TDP ఫ్లోర్ లీడర్‌గా) ఉన్నప్పుడు తాము పరకాలను జిల్లా చేయాలని వినతి పత్రం సమర్పించినట్లు గుర్తు చేశారు. నాడు తాము ఆ వినతి పత్రం సమర్పిస్తున్న సమయంలో, నాటి టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, నేటి పరకాల ఎమ్మెల్యేగా ఉన్న రేవూరి ప్రకాష్ రెడ్డి స్వయంగా ప్రత్యక్ష సాక్ష్యంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. నాడు పరకాలకు జిల్లా కేంద్రమయ్యే అన్ని అర్హతలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అంగీకరించిన విషయానికి రేవూరి ప్రకాష్ రెడ్డి పెద్ద సాక్షి అని పేర్కొన్నారు.నేడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో పరకాలకు వస్తున్నందున, నాటి ఆయన హామీని, నాడు సాక్ష్యంగా ఉన్న రేవూరి ప్రకాష్ రెడ్డి స్వయంగా ముఖ్యమంత్రికి గుర్తు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల, యువత ఆకాంక్షను ముఖ్యమంత్రికి వివరించాలని డిమాండ్ చేశారు. పరకాల చుట్టుపక్కల ప్రాంతాల పరిపాలనా సౌలభ్యం, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చేత జిల్లా ప్రకటన చేయించేలా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ చూపాలని ఇంగిలి వీరేష్ రావు కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు నాగెల్లి రంజిత్,దాసరి సాయి,కృపేందర్ రెడ్డి, నిఖిల్,రాకేష్ ఉన్నారు.

## జూనియర్ కళాశాలలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

### నోట్ బుక్స్ ను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదవాలి: ప్రిన్సిపాల్ శోభారాణి

ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట:పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గురువారం ఉచిత నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న నోట్‌బుక్స్‌ను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.విద్యార్థుల చదువుకు అవసరమైన నోట్‌బుక్స్ ఉచితంగా అందడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించాలని అధ్యాపకులు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు ప్రభాకర్, అనంత రాజ్ శర్మ, మల్లేశం, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.









## తలకు గాయం అయితే నిర్లక్ష్యం వద్దు

- 14 ఏళ్ల బాలుడి పుర్రెలో భారీ రక్తస్రావం
- మెదడుపై పెరిగిన ప్రాణాంతక ఒత్తిడి
- అత్యవసర శస్త్రచికిత్సతో మృత్యువు అంచుల నుంచి బయటపడిన తేజ
- యశోదా వైద్యుల చాకచక్యం

**ప్రజా వాయిస్,కోదాడ:** రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైతే బయటకు పెద్దగా గాయం కనిపించలేదని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పుర్రె లోపల రక్తస్రావం జరిగి మెదడుపై ఒత్తిడి పెరిగితే పరిస్థితి అత్యంత విషమంగా మారే అవకాశం ఉందని సూచిస్తున్నారు.సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన 14 ఏళ్ల మల్లెబోయిన తేజ దురాజ్‌పల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. అనంతరం మూర్ఛ రావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో పుర్రె లోపల భారీగా రక్తం పేరుకుపోయి మెదడుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినట్లు గుర్తించారు. మెదడు సహజ స్థానంలో నుంచి పక్కకు జరిగినట్లు నిర్ధారించారు.అదే సమయంలో పక్కటెముక విరగడంతో ఊపిరితిత్తి చుట్టూ గాలి చేరినట్లు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలోని వైద్యబృందం వెంటనే అత్యవసర క్రానియోటమీ నిర్వహించింది. మెదడుపై ఒత్తిడి కలిగిస్తున్న రక్తాన్ని తొలగించి, దెబ్బతిన్న పుర్రె ఎముకను టైటానియం ప్లేట్లు, స్క్రూలతో పునర్నిర్మించారు. ఊపిరితిత్తి సమస్యకు చికిత్స అందించడంతో పాటు శ్వాసమార్గ నిర్వహణ కోసం ట్రాకియోస్టమీ చేశారు.న్యూరోసర్జరీ, క్రిటికల్ కేర్, కార్డియోథొరాసిక్, పీడియాట్రిక్స్ విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించి బాలుడి ప్రాణాలను కాపాడారు.ప్రతి నిమిషం కీలకమేప్రమాదం తర్వాత స్పృహ కోల్పోవడం, మూర్ఛ, అసాధారణ మగత, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించాలని డా. శ్రీనివాస్ బొట్ల సూచించారు. సకాలంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన అత్యవసర న్యూరో సర్జరీ అందిస్తే శాశ్వత మెదడు నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని యశోదా మలక్‌పేట్ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. కార్యక్రమంలో డా. శ్రీనివాస్ బొట్ల, వాసుకిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టండి...

- యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్



**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే గొప్ప దానం మరొకటి లేదని యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో సుద్దాల గ్రామానికి చెందిన అవిరినేని జ్యోతి, సతీష్‌రావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ని దానాలు చేసినా ఇంకా కావాలని కోరుతారని, కానీ అన్నదానం చేసినప్పుడు కడుపు నిండిన తర్వాత 'ఇక చాలు' అనే మాట వస్తుందని అన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సతీష్‌రావు చాలా కాలంగా ఫౌండేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఆ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్, కేంద్రం ఇన్‌చార్జి శ్రీనివాస్, సిబ్బంది సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో గుడుంబాపై పోలీసుల దాడులు

### 15 లీటర్ల గుడుంబా స్వాధీనం



**ప్రజా వాయిస్, తొర్రూర్ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం భీముని తండాలో గుడుంబా తయారీ, విక్రయాలపై తొర్రూరు పోలీసులు తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఎస్సై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 250 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు.గుడుంబా తయారీ, విక్రయాలు, అక్రమ మద్యం కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాల సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## విద్యార్థులకు యూనిఫామ్ మరియు స్పోర్ట్ షూస్ అందజేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**ప్రజావాయిస్, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని దాదా సాహెబ్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శంకరాచార్య సేవాసమితి ఆధ్వర్యంలో దాక్షాయిని జయంతి ఎస్బిఐ మేనేజర్ హైదరాబాద్,దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్,యూనిఫామ్స్,షూ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి గూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్,స్థానిక పాఠశాల హెచ్‌ఎం రాజు,శ్రావణి,రవికాంత్,తదితరులు పాల్గొన్నారు.

## వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

- ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

**ప్రజా వాయిస్ / బొమ్మలరామారం :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం ప్యారారం గ్రామంలో గురువారం మండల వ్యవసాయాధికారి దుర్గేశ్వరి ఆధ్వర్యంలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దుల సంజీవరెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి, అక్కడ సాగు చేస్తున్న కూరగాయలు, బీరపందిరి తోట, వరిపొలం, పెసర, మినుములు తదితర పంటలను పరిశీలించారు.
ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలైన కంది, మినుములు, పెసర, కూరగాయలు, వేరుసెనగ తదితర పంటలను సాగు చేయాలని వ్యవసాయాధికారి సూచించారు.
రైతులు తమ వ్యవసాయ భూములను ఖాళీగా ఉంచకుండా వర్షాధార పంటలు సాగును కొనసాగిస్తూ రైతు భరోసా ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి కోరారు.
ఈ కార్యక్రమంలో వట్టుపల్లి నరసింహులు, మద్దుల సంజీవరెడ్డి, చిమ్ముల నరసింహారెడ్డి, చిమ్ముల లక్ష్మీనారాయణరెడ్డి, ధిరావత్ సామ్య, చీర్ల కొమురయ్య, చిమ్ముల ప్రభాకర్‌రెడ్డి, చీర్ల నవీన్‌కుమార్, మద్దుల సావిత్రమ్మ, వనం బాలరాజు, చింతల సత్యనారాయణ, AEO వరలక్ష్మి , రైతులు పాల్గొన్నారు.



# కుల ధ్రువీకరణ పత్రాల పేరుతో వసూళ్ల దందా..?

- 416 ఎకరాల్లో మిస్సైల్ తయారీ యూనిట్‌కు భూసేకరణ వేగం
- దేవరకద్రలో మూడు గ్రామాల్లో కొనసాగుతున్న భూసర్వేలు
- రేవంత్‌రెడ్డి – రాజ్‌నాథ్‌సింగ్ భేటీ తర్వాత ప్రాజెక్టుపై వేగం
- స్థానిక యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు




**ప్రజా వాయిస్, మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ జిల్లాకు రక్షణ రంగంలో భారీ ప్రాజెక్టు రానుంది. దేవరకద్ర మండలంలోని జీనుగురాల, చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి గ్రామాల పరిధిలో ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ వేగం పుంజుకుంది. మొత్తం 416.18 ఎకరాల భూమిని అధికారులు గుర్తించి క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల సర్వే పూర్తికాగా.. ప్రస్తుతం పట్టా భూముల పరిశీలన కొనసాగుతోంది.

### రేవంత్–రాజ్‌నాథ్ భేటీతో వేగం

బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది జూలైలో డీఆర్‌డీవో అధికారులు మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించి భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు. రవాణా సదుపాయాలు, రోడ్డు, రైలు మార్గాలు అందుబాటులో ఉండటంతో పాలమూరు ప్రాంతం ఈ ప్రాజెక్టుకు అనుకూలంగా ఉంటుందని అధికారులు భావించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సమావేశమై బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటుపై చర్చించారు. కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడంతో రాష్ట్ర యంత్రాంగం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసింది.

### మూడు గ్రామాల్లో సర్వేలు

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు మూడు గ్రామాల్లో భూముల వివరాలను సేకరిస్తున్నారు. చౌదర్‌పల్లిలోని సర్వే నంబర్లు 295, 296తో పాటు బస్వాయిపల్లి, జీనుగురాల గ్రామాల్లోని పట్టా భూములపై సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేకు ముందుగానే గ్రామ పంచాయతీల ద్వారా రైతులకు సమాచారం అందించి వారి సమ్మతితోనే భూముల పరిశీలన చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. త్వరలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి రైతులకు ఆమోదయోగ్యమైన నష్టపరిహారాన్ని నిర్ణయించనున్నట్లు సమాచారం.

### పాలమూరు ఆర్థిక ముఖచిత్రం మారేనా?

బ్రహ్మోస్ తయారీ కేంద్రం ఏర్పాటైతే పాలమూరు ప్రాంత ఆర్థిక ముఖచిత్రం మారే అవకాశం ఉంది. ప్రధాన యూనిట్‌కు అనుబంధంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, లాజిస్టిక్స్, రవాణా రంగాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానికంగా పరిశ్రమల విస్తరణతో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు కూడా ఊపందుకోనున్నాయి.

### యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు

బ్రహ్మోస్ యూనిట్ ద్వారా ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్హతలు కలిగిన యువతకు సాంకేతిక విభాగాల్లో అవకాశాలు లభించనున్నాయి. నాణ్యత నియంత్రణ, పరిపాలన, భద్రత, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లోనూ ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రధాన తయారీ యూనిట్‌తో పాటు అనుబంధ పరిశ్రమల ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు స్థానిక యువతకు లభిస్తాయని అధికారులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
రక్షణ రంగంలో తెలంగాణకు కీలక తయారీ కేంద్రంగా పాలమూరు ఎదిగేందుకు బ్రహ్మోస్ యూనిట్ దోహదపడుతుందని భావిస్తున్నారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయి.. ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే దేవరకద్రతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపొచ్చే అవకాశం ఉంది.

# ఎమ్మెల్యే పేరు లేకుండా సమావేశం.. వాయిదా

**ప్రజా వాయిస్ కొల్చారం:** మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఆహ్వాన పత్రికలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పేరు లేకపోవడంతో ఈ నెల 11న నిర్వహించాల్సిన సమావేశం వాయిదా పడింది. శుక్రవారం (14న) మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే సమావేశం నిర్వహించనున్న విషయాన్ని స్థానిక విలేకరులకు సైతం ఎంపీడీవో కార్యాలయం సమాచారం ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. సర్పంచులు ఎన్నికై ఏడు నెలలు పూర్తయినా ఇప్పటివరకు మండల పరిషత్ కార్యాలయంలో ఒక్క సాధారణ సమావేశం కూడా నిర్వహించకపోవడంపై పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### సర్పంచులకు అందని ఆహ్వానాలు

శుక్రవారం నిర్వహించనున్న సమావేశానికి ఇప్పటివరకు తమకు ఆహ్వానం అందలేదని మండలంలోని పలువురు సర్పంచులు తెలిపారు. గ్రామస్థాయిలో




ప్రజలతో నేరుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులుగా ఉన్న సర్పంచులతో మండల సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

### ఎమ్మెల్యే పేరు లేకపోవడంతో వాయిదా

స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండానే, ఆమె పేరు ఆహ్వాన పత్రికలో లేకుండానే ఈ నెల 11న సమావేశం ఏర్పాటు చేయడంపై ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పేరు లేకుండానే సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వాయిదా వేయడంపై బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మళ్లీ వాయిదా పడుతుందా?

శుక్రవారం జరిగే సమావేశంలో మండలంలోని ప్రధాన సమస్యలు ఎంతవరకు చర్చకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. సమావేశంలో ప్రజాప్రతినిధులు ఎంపీడీవో వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్న చర్చ కూడా సాగుతోంది. ఈసారి సమావేశం సజావుగా జరుగుతుందా, లేక మరోసారి వాయిదా పడుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.
మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం విషయమై ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగంను వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

## ప్రజా సొమ్ము దుర్వినియోగం చేస్తా సహించేది లేదు

- ఎంఆర్‌పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షులు ఆనేగాళ్ల ఆనంద్ మాదిగ
- కొందుర్గ్ మండల పరిషత్‌లో నిధుల అక్రమ విత్‌డ్రాలపై సమగ్ర విచారణ జరపాలి డిమాండ్

**ప్రజావాయిస్/ షాద్ నగర్:** కొందుర్గ్ మండల ప్రజా పరిషత్‌లో ప్రభుత్వ నిధుల అక్రమ విత్‌డ్రాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎంఆర్‌పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షులు ఆనేగాళ్ల ఆనంద్ మాదిగ డిమాండ్ చేశారు ఈ వ్యవహారానికి సంబంధించి ఆయన పలు ఆడియోలను విడుదల చేశారు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రజా సొమ్మును ప్రైవేట్ వ్యక్తుల ద్వారా డ్రైవర్ పేరుతో సైతం విత్‌డ్రా చేసినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఆనంద్ మాదిగ ఆరోపించారు ప్రభుత్వ నిధులను నిబంధనలకు విరుద్ధంగా విత్‌డ్రా చేసి ఉంటే అది తీవ్రమైన విషయమని ఆయన పేర్కొన్నారు ప్రభుత్వ నిధులు ఎవరెవరి ద్వారా విత్‌డ్రా చేశారు ఏ అవసరాలకు వినియోగించారు నిధుల వినియోగంలో నిబంధనలు పాటించారా అనే అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు
ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత అధికారులు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆనేగాళ్ల ఆనంద్ మాదిగ కోరారు ప్రజా సంక్షేమానికి కేటాయించిన నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని ప్రజా సొమ్ము దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు..



# సేవకు దక్కే గుర్తింపు నిజమైన విజయానికి నిదర్శనం

- ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోడ ఈర్య

**ప్రజా వాయిస్, కొత్తగూడ ;** రాజకీయాల్లో దశాబ్దాల పాటు పార్టీ జెండాను మోస్తూ, క్షేత్రస్థాయిలో చేసిన సేవకు దక్కే గుర్తింపు నిజమైన విజయానికి నిదర్శనం. కొత్తగూడ మండలం మైలారం తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోడ ఈర్య ప్రస్థానం ఇందుకు నిలువెత్తు నిదర్శనం.
సుమారు 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ కి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

### గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడిగా ప్రారంభం

గ్రామ పార్టీ అధ్యక్షుడిగా సేవలు మండల కమిటీ లో క్రియాశీల నాయకుడిగా బాధ్యతలు ఎస్టీ సెల్ మండల



అధ్యక్షుడిగా తాజాగా ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం మైలారం తండాలో ఆయనకు తిరుగులేని పట్టు తండా లో మొత్తం 300 ఓట్లు ఉంటే, కాంగ్రెస్ పార్టీకి 220కి పైగా ఓట్లు పోలయ్యేలా ఈర్య కృషి చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో 180ఓట్లు రాగా, ఎంపీ ఎన్నికల నాటికి దానిని ఏకంగా 213 ఓట్లకు పెంచారు. కొత్తగూడ గ్రామ పంచాయతీలో ఏ అభ్యర్థి గెలవాలన్నా మైలారం తండా ఓట్లే కీలకం కావడంలో ఆయన వ్యూహమే ప్రధానం.
తన రాజకీయ ప్రయాణంలో అండగా నిలిచిన మంత్రి సీతక్క తో పాటు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రూప్సింగ్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, సుంకరబోయిన మొగిలి, చల్ల నారాయణ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్లెదుటే జోరుగా' ప్లాస్టిక్'దందా!

- కంటపడని నిబంధనలు..!
- పర్యావరణాన్ని మింగేస్తున్న నిషేధిత ప్లాస్టిక్ వ్యాపారం
- టీఎన్‌జీవోస్ వెంకటేశ్వరస్వామి ఆలయం పక్కనే యథేచ్ఛగా తయారీ
- అత్తాపూర్ సర్కిల్ అధికారుల ఉదాసీనతపై స్థానికుల ఆగ్రహం
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చర్యలు ఎక్కడ..?

**ప్రజావాయిస్/రాజేంద్రనగర్:** పర్యావరణానికి పెనుముప్పుగా మారిన నిషేధిత ప్లాస్టిక్ కవర్ల తయారీపై సంబంధిత శాఖల నిర్లక్ష్యం బహిర్గతమవుతోంది.ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం అమలు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ తయారీ యథేచ్ఛగా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కళ్లెదుటే జోరుగా 'ప్లాస్టిక్' దందా జోరుగా నడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిబంధనలు కప్పేశారా అని పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, టీఎన్‌జీవోస్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్ల తయారీ కేంద్రం నిరాటంకంగా కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. టీఎన్‌జీవోస్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి సమీపంలోనే ఈ తయారీ యూనిట్ కొనసాగుతుండటం స్థానికులను కలవరపెడుతోంది.రోజూ పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు తయారు చేసి మార్కెట్‌కు తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. పర్యావరణానికి హానికరమైన ఈ కార్యకలాపాల వల్ల కాలుష్యం పెరగడమే కాకుండా ప్రజారోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తరచూ సంచరించే ప్రాంతంలోనే ఈ యూనిట్ నడుస్తున్నప్పటికీ చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొంటున్నారు.టీఎన్‌జీవోస్ కాలనీలో నడుస్తున్న ఈ ప్లాస్టిక్ కవర్ల తయారీ కేంద్రాన్ని అత్తాపూర్ సర్కిల్ శానిటేషన్ విభాగం, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
ఈ వ్యవహారంపై వివరణ కోసం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ని ఫోన్‌లో



సంప్రదించగా,ఆయన అందుబాటులోకి రాలేదు.

### మాకు సంబంధం లేదు

ప్లాస్టిక్ కవర్ల తయారీ యూనిట్లపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అత్తాపూర్ సర్కిల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతిని చరవాణిలో సంప్రదించగా,"తయారీ యూనిట్లపై మా శాఖకు ప్రత్యక్ష సంబంధం లేదు. దుకాణాల్లో నిషేధిత ప్లాస్టిక్ వినియోగం కనిపిస్తే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం"అని ఆయన పేర్కొన్నారు.

## తొలిరోజే పోటెత్తిన భక్తజనం, శివనామస్మరణతో మార్మోగిన ఆలయం

### శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం తొలిరోజు పూజలు

### భక్తి శ్రద్ధలతో శ్రావణమాసం పూజలు

**ప్రజా వాయిస్/పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రంలోని కొలువై ఉన్నటువంటి కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా వెలుగొందుతున్న శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రావణ మాసం తొలి రోజు గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకంతో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజ నాగరాజు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 'దిశా' మాస సమీక్షా సమావేశం

- మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్ష లో భాగంగా హెచ్ఐవి అనుమానితులను బాధితులను త్వరగా గుర్తించాలి.
- ఎన్జీవోల పనితీరుపై క్షుణంగా సమీక్ష చేపట్టాలి.
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్



**ప్రజా వాయిస్/ మహబూబాబాద్, జిల్లా :** కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో గురువారం 'దిశా' మాస సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లాలో పనిచేస్తున్న ఐసిటిసి (ICTC) కౌన్సిలర్లు మరియు ఎన్జీవోల (NGOs) పనితీరుపై క్షుణ్ణంగా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్షలో భాగంగా హెచ్ఐవి(HIV) అనుమానితులను/బాధితులను త్వరగా గుర్తించాలని, నిర్ధారణ అయిన హెచ్ఐవి(HIV) పాజిటివ్ వ్యక్తులందరికీ ఖచ్చితంగా ఏ ఆర్ టి (ఆంటి రెట్రో వైరల్ థెరపీ) చికిత్స అందించేలా ఎంజీఎంఆసుపత్రికి పంపించాలని ఏ ఆర్ టి మందులు వాడుతున్న వారందరికీ సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా వైరల్ లోడ్ (Viral Load) పరీక్షలు నిర్వహించేందుకు ఎంజీఎం కి పంపాలని అన్నారు. జిల్లాకు కేటాయించిన 95-95-95 లక్ష్యాలను విజయవంతంగా సాధించినప్పుడే రాష్ట్రస్థాయిలో జిల్లాను సురక్షిత జిల్లాగా నిలపగలమని అన్నారు. ఈ సమీక్షా కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అర్జున్, దిశా (DISHA) సిబ్బంది, డిస్ట్రిక్ట్ సహాయోగి, ఐసిటిసి కౌన్సిలర్లు, వివిధ ఎన్జీవోల సిబ్బంది మరియు కరుణామయిత్రి పాజిటివ్ పీపుల్ నెట్వర్క్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యం చేరండి

- షాబాద్ ఎస్ఐ చెన్నారెడ్డి
- నగర్‌కుంట చౌరస్తాలో వాహన దారులకు స్పెషల్ డ్రైవ్



**ప్రజా వాయిస్/షాబాద్:** షాబాద్ మండల పరిధిలోని నగర్‌కుంట చౌరస్తా వద్ద షాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ చెన్నారెడ్డి నేతృత్వంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా రహదారి నిబంధనలు పాటించని వాహనదారులకు చలానాలు విధించడమే కాకుండా రోడ్డు భద్రతపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు తనిఖీల సమయంలో ఎస్ఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని అలాగే వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణ రక్షణగా నిలుస్తుందని కుటుంబ సభ్యుల సంక్షేమం దృష్ట్యా ప్రతి ఒక్కరూ వాహన చోదన నిబంధనలను పాటించాలని సూచించారు అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఈ తనిఖీలు మరియు

## ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

- జేబీపీ పోరాటంతో డీపీఆర్ టెండర్ రద్దు
- టెండర్ రద్దుతో చేతులు దులుపుకోవడం కాదు
- అవినీతి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ప్రజా పోరాటాలకు ఎవరైనా తలవంచాల్సిందే
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




**ప్రజా వాయిస్, పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల ప్రెస్ క్లబ్ లో జైభీమ్ రావ్ భారత్ పార్టీ.జేబీపీ.ఆధ్వర్యంలో గురువారం నాడు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విలేకరుల సమావేశం మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ.జేబీపీ, ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న నిరంతర ప్రజా పోరాటానికి మరోసారి విజయం లభించిందని ఆపార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.జైభీమ్ రావ్ భారత్ పార్టీ పోరాటం నేపథ్యంలో డీపీఆర్ టెండర్‌ను రద్దు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా,పారదర్శకతకు తావులేకుండా వ్యవహరిస్తే ప్రజా ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలపై న్యాయబద్ధంగా,నిరంతరం పోరాటం చేస్తే చివరకు అధికార యంత్రాంగం కూడా ప్రజల డిమాండ్లకు తలవంచాల్సిందేనని అన్నారు. డీపీఆర్ టెండర్ రద్దు చేయడంతో సమస్య పూర్తయినట్లు అధికారులు భావించకూడదని"టెండర్ ప్రక్రియలో అవినీతి,అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం టెండర్ రద్దు చేసి చేతులు దులుపుకోవడం ప్రజలను మోసం చేయడమే అని యెర్రా కామేష్ వ్యాఖ్యానించారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే ఏ ప్రయత్నాన్నైనా జైభీమ్ రావ్ భారత్ పార్టీ అడ్డుకుంటుందని ఆయన హెచ్చరించారు.టెండర్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలని,నిబంధనలను ఉల్లంఘించిన అధికారుల పాత్రపై విచారణ జరిపించాలని,ఇప్పటికే డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్,తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు.ప్రజా సమస్యలపై జేబీపీ పోరాటం ఇక్కడితో ఆగదని యెర్రా కామేష్ తెలిపారు.కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి,అక్రమాలు,ప్రజా నిధుల దుర్వినియోగంపై పార్టీ నిరంతరం నిఘా ఉంచుతుందని అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం కొనసాగుతుంది. అని యెర్రా కామేష్ స్పష్టం చేశారు,డీపీఆర్ టెండర్ రద్దు ప్రజా పోరాటానికి వచ్చిన ప్రాథమిక విజయమేనని,అయితే అసలు బాధ్యులపై చర్యలు తీసుకున్నప్పుడే పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పాల్వంచ,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు నిట్టా నర్సింహా,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో వెల్లివిరిసిన దేశభక్తి

- ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్న తిరంగా ర్యాలీకి అపూర్వ స్పందన
- బీజేవైఎం పిలుపుతో కదిలిన 4,000 మంది విద్యార్థులు, యువత
- జాతీయ జెండాలతో కుత్బుల్లాపూర్ వీధుల్లో హోరెత్తిన దేశభక్తి నినాదాలు



**ప్రజావాయిస్/కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ ఘనంగా జరిగింది. ఐ డి పి ఎల్ ఎక్స్ రోడ్ నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో సుమారు 4,000 మంది విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు.
ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరి వర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈటల రాజేందర్ పాల్గొనడంతో ర్యాలీలో యువతలో మరింత ఉత్సాహం నెలకొంది.
కార్యక్రమంలో ఎస్. మల్లారెడ్డి, కొల్లి మాధవి, తాదూరి శ్రీనివాస్, కాంతారావు, శేఖర్ యాదవ్, రావుల శేషగిరి, విఘ్నేష్, నల్ల జై శంకర్ గౌడ్, వేముల రమేష్, గారిగే శేఖర్, పులి బలరాం, సుబ్బారావు, నందనం దివాకర్, రాజా సదానందం, రాజేష్ చారి, ఝాన్సీ, నాగదీప్, శ్యామ్ కిరణ్ రెడ్డి, శ్రీనాథ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థులు, యువత ప్రదర్శించిన ఉత్సాహం, క్రమశిక్షణ, దేశభక్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీని విజయవంతం చేసిన విద్యార్థులు, యువతతో పాటు బీజేవైఎం వాలంటీర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి



కృషితోనే తిరంగా ర్యాలీ విజయవంతమైందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి నూతన కమిటీలు

- టీయుడబ్ల్యూజే హెచ్- 143 వికారాబాద్ నియోజకవర్గ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- గౌరవ అధ్యక్షులుగా కే. నర్సింలు, ఎల్. విశ్వనాథం, ఎం. నాగిరెడ్డి
- అధ్యక్షుడిగా కే. గోపాల్, ప్రధాన కార్యదర్శిగా కె. సంతోష్ కుమార్



**ప్రజావాయిస్/వికారాబాద్:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్ -143 వికారాబాద్ నియోజకవర్గ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
రాష్ట్ర నాయకులు ఆసిఫ్ హుస్సేన్, జిల్లా కన్వీనర్ రవీందర్, కో-కన్వీనర్లు జి. నర్సింలు, టి. ఆనంద్, సయ్యద్ జావీద్ పాషా, కే. సంతోష్ కుమార్, బి. రాజు ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ జరిగింది.నూతన కమిటీలో బాగంగాగౌరవ అధ్యక్షులుగా కే. నర్సింలు, ఎల్. విశ్వనాథం, ఎం. నాగిరెడ్డి లను ఎన్నుకోగా, నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా కే. గోపాల్, **వర్కింగ్ ప్రెసిడెంట్:** పి. అరుణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎం. అమరేందర్, ప్రధాన కార్యదర్శిగా కె. సంతోష్ కుమార్, కోశాధికారిగా ఎం. వెంకటేష్, సంయుక్త కార్యదర్శులు వి. రామకృష్ణాచారి, పి. అంజిలయ్య, మీడియా ఇంచార్జీలు బి. నర్సింలు, టి. నరేందర్కా ర్యదర్శులు: బి. నర్సింలు (రాజు), షఫీ లను ఎన్నుకున్నారు. **కార్యవర్గ సభ్యులు:** కే. లాలయ్య, టి. జగన్, సందీప్ గుప్తా, ఎన్. అరుణ్, సి. విజయ్, ఎస్. శ్రీకాంత్.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు రాష్ట్ర, జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## మత్తు రహిత సమాజమే లక్ష్యం

- 'నషా ముక్త్ భారత్'లో భాగంగా జెడ్పీహెచ్ఎస్‌లో చిత్రలేఖనం పోటీలు




**ప్రజా వాయిస్ , కోరుట్ల :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'నషా ముక్త్ భారత్' (మత్తు పదార్థాల రహిత భారత్) 100 వారాల కార్యాచరణలో భాగంగా చిన్నారుల్లో అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 6వ తరగతి విద్యార్థులకు 'నషా ముక్త్ భారత్' ప్రచార రాయబారి చందా నాగరాజు ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై విద్యార్థులు గీసిన చిత్రాలు అందరినీ ఆలోచింపజేశాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సృజనాత్మకతను, సామాజిక స్పృహను ప్రత్యేకంగా అభినందించారు. చిన్నతనం నుంచే ఇలాంటి అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో మత్తు లేని సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చందా నాగరాజును పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ముదిరాజ్ యువత మెపాలోకి రావాలి

- పులి దేవేందర్ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు.
- 50 ఏళ్లు దాటిన ప్రతి ముదిరాజ్‌కు ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలి.

**ప్రజా వాయిస్ ములుగు జిల్లా; వెంకటాపూర్ మండలం;** ముదిరాజ్ యువత రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని, అందుకు మెపాను వేదికగా చేసుకుని ఐక్యంగా ముందుకు సాగాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లిలో పల్లె పల్లెకు మెపా కార్యక్రమంలో భాగంగా ముదిరాజులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధి కోసం యువత చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**50 ఏళ్లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు పెన్షన్ ఇవ్వాలి.**

గౌడలు, చేనేత వృత్తి కార్మికులకు అందిస్తున్న విధంగా 50 ఏళ్లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు ప్రత్యేక పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెపా పట్టణాలకే పరిమితం కాకుండా ప్రతి పల్లెకు చేరుకుని ముదిరాజుల సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు.

**గ్రామీణ ప్రాంతాల్లో ముదిరాజులను ఏకం చేస్తాం:**

**కుక్కల నాగరాజు.**

ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజులను ఏకం చేసి, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం వెల్తుర్లపల్లికి చెందిన శతాబ్ది వృద్ధురాలు కొంతం శాంతమ్మ ముదిరాజ్ దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు.
కార్యక్రమంలో భూమా నరేష్ ముదిరాజ్, మేకల రమేష్ ముదిరాజ్, కొంతం రామ్‌దాస్, కొంతం దేవేందర్, కొంతం సంజీవ్, కొంతం రాజయ్య, శ్రావణ్ కుమార్, శివ సాగర్, శ్యాంసుందర్, రెడ్డి గణపతి, రెడ్డి దామోదర్, డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## వినోబానగర్ లో ఉచిత టీబీ నిర్ధారణ శిబిరం



**జూలూరుపాడు, ప్రజా వాయిస్:** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ప్రత్యేక ఆదేశాల మేరకు మండల పరిధి వినోబానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉచిత టీబీ (క్షయ వ్యాధి) నిర్ధారణ, అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నవీన్, ఎంపీఓ తులసిరామ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, అందులో భాగంగానే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘకాలంగా దగ్గు, జ్వరం వంటి టీబీ లక్షణాలతో బాధపడుతున్న వారు వెంటనే వైద్యులను సంప్రదించి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని, అలాగే ప్రభుత్వం అందించే ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పోలీసుల పేరిట సైబర్ మోసం

- ఇద్దరి అరెస్ట్

**ప్రజా వాయిస్ వేములవాడ/చందుర్తి :** పోలీసు అధికారులమంటూ సైబర్ మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు కిలుకాని సాయిచంద్, కట్కూరి శరత్ కుమార్‌లను చందుర్తి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరు గూగుల్, టెలిగ్రామ్ ద్వారా నంబర్లు సేకరించి, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేరుతో అత్యవసర వైద్య ఖర్చులంటూ మోసాలకు పాల్పడేవారు. ఇందులో భాగంగా చందుర్తికి చెందిన చిలుక పెంటయ్య నుంచి రూ. 70,000 ఒక పెట్రోల్ బంక్ నంబర్‌కు పంపించుకుని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ప్రత్యేక బృందం సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకుంది. వారి నుంచి రూ. 18,000 నగదు, ఫోన్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.



## అత్యుత్తమ దానం - అవయవ దానం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళి మోహన్



**ప్రజా వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 'ప్రపంచ అవయవ దాన దినోత్సవం' సందర్భంగా గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి షాలిని షాకెల్లి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సంస్థ చైర్మన్ కె. మురళి మోహన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. న్యాయ మూర్తి మాట్లాడుతూ.. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడు పడవోయ్' అన్న గురజాడ మాటలకు నిలువెత్తు నిదర్శనం అవయవ దానమని, ఒకరి చిన్న త్యాగం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు."బ్రెయిన్ డెడ్ (మస్తిష్క మరణం) పొందిన వ్యక్తుల కుటుంబ సభ్యులు ధైర్యంతో ముందుకు వచ్చి అవయవ దానానికి అంగీకరిస్తే, ఎంతోమంది నిరాశలో ఉన్న బాధితులకు నూతన జీవితాన్ని అందించవచ్చని తెలిపారు. అవయవ దానం పట్ల సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరూ దీనిపై విస్తృత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 'మానవ అవయవాల మార్పిడి చట్టం' మరియు అవయవ దాన నమోదు ప్రక్రియపై న్యాయపరమైన అంశాలను వివరించారు. అననంతరం అవయవ దానం ద్వారా కాలేయ మార్పిడి జరిగినటువంటి గ్రహీత పరకాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అవయవాల కోసం ఎదురు చూసే వారికి జీవన్ దాన్ సంస్థ వరం లాంటిదాన్నారు. హైదరాబాద్ లోని నిమ్స్ కేంద్రంగా ఇది పనిచేస్తుండగా అవయవం అవసరమైన వారు జీవన్ దాన్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలియచేశారు. అనంతరం న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ..పుట్టుక నీది చావు నీది, బ్రతుకంతా సమాజానిది' అన్న కాళోజీ మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని బ్రతికి ఉన్నంత కాలం సమాజానికి సేవ చేయడమే కాక, మరణానంతరం కూడా తన అవయవాల ద్వారా మరొకరి శరీరంలో జీవాన్ని నిలపడం కంటే పెద్ద సమాజ సేవ మరొకటి ఉండదన్నారు.ఈ సందర్భంగా అవయవ దానం, నేత్ర దానం మరియు శరీర దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సమ్మతి పత్రాలను పూరించి అందించిన ఉదార స్వభావులను జిల్లా ప్రధాన

## బంజారాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం గొప్ప విషయం: మంత్రి సీతక్క

- సారంగపల్లి'లో తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క.



**ప్రజా వాయిస్ ములుగు జిల్లా:** ములుగు మండలం జగ్గన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని సారంగపల్లి గ్రామంలో బంజారాల ముఖ్య పండుగ తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..... బంజారాల ముఖ్య పండుగ తీజ్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బంజారా సోదర, సోదరీమణులు తమ సంస్కృతి, సంప్రదాయాలు, జాతి మూలాలను మరువకుండా సమాజాన్ని గౌరవించుకుంటూ పండుగలు జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. గ్రామస్థులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్, గ్రామ సర్పంచ్ అర్రెం వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్, వార్డు సభ్యులు, బంజారా సంఘం నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలను కాపాడండి

- రోడ్డు మరమ్మత్తులు చేయండి
- ఆర్ & బి ఏఈ కలిసిన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**ప్రజా వాయిస్, చేగుంట :** పులిమామిడి గ్రామం నుండి నార్లపూర్ కు వెళ్ళే రోడ్డు మరమ్మతులు చేయాలని పులిమామిడి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ ఈఈ కి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు పరిస్థితి బాగోలేదని, గుంతల మయంగా మారడంతో, తరచు వాహనదారులు పడిపోతున్నారని, రోడ్లు బాగుంటే ప్రజలు తన గమ్యాన్ని చేరుకుంటారానీ అన్నారు, ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే చొరవ చూపి,పులిమామిడి గ్రామం నుండి నార్లాపూర్ కు రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు అధికారులను కోరారు,

## కాసులాబాద్ గ్రామానికి బీటీ రోడ్డు కావాలని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించిన గ్రామస్తులు



**ప్రజా వాయిస్ మిరుదొడ్డి :** ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా ఊరు రోడ్డు దుస్థితి మాత్రం మారడం లేదంటూ ఆగ్రహించిన గ్రామస్తులు పార్టీలకు అతీతంగా సిద్దిపేట రామయంపేట ప్రధాన రహదారిపై బైఠాయించి మా రోడ్డును మరమ్మతు చేయించాలంటూ రోడ్డుపై భీష్మించుకుని కూర్చొని ధర్నా రాస్తారోకో నిర్వహించారు సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కాసుల బాద్ గ్రామం నుండి దుబ్బాక మండలం హబ్సిపూర్ ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారి ఎందరో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన రోడ్డును మరమ్మత్తు చేయలేదంటూ ఆగ్రహానికి గురైన గ్రామస్తులు హబ్సిపూర్ ప్రధాన రహదారిపై గ్రామస్తులు
ధర్నా రాస్తారోకో మారు రెండు గంటల పాటు నిర్వహించారు అంతేకాకుండా ప్రభుత్వానికి ఎమ్మెల్యే ఎంపీపీ వ్యతిరేకంగా నిదానాలు చేశారు దీంతో రెండువైపులా భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఓట్లు ఉన్నప్పుడు మాత్రమే గ్రామానికి వస్తారు. తప్ప మా గ్రామ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు రాజకీయ నాయకులు పట్టించుకోని రోడ్డును మరమ్మతు చేయాలన్నారు లేనిపక్షంలో నిరాహార దీక్షల కైనా వెనుకాడమన్నారు కలెక్టరేట్ ను ముట్టడించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు తక్షణమే రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## భూమి వివాదంపై హెచ్చరిక బోర్డులు

- ప్లాట్లు కొనొద్దంటూ వారసుల ఆందోళన
- అందోళన చేస్తున్న భాదితులు

**ప్రజా వాయిస్ హన్మకొండ /హసన్‌పర్తి:** హనుమకొండ జిల్లా ఎర్రగట్టు గుట్ట సమీపంలో ఉన్న సర్వే నంబర్119/ఎ , 119/బి భూమి వివాదం లో ఉందని, అ భూమి ఎవరి కొనుగోలు చేయవద్దని భాదితులు బోర్డు ఏర్పాటు చేసి గురువారం అందోళన చేపట్టారు, భూమికి సంబంధించిన యాజమాన్య హక్కులు, రెవెన్యూ రికార్డుల మార్పులపై స్పష్టత ఇవ్వాలని మేకల పుల్లయ్య వారసులు అధికారులను కోరారు .ఈ సందర్భంగా భాదితులు మాట్లాడుతూ.954 నుంచి 1980 వరకు మేకల పుల్లయ్య పట్టాదారుగా కొనసాగినట్లు తమ వద్ద ఉన్న రికార్డులు సూచిస్తున్నాయని వారసులు పేర్కొన్నారు. అనంతరం భూమి మేకల దుర్గయ్య, ఆపై మేకల సదానందం పేర్లపైకి ఎలా మారిందనే అంశంపై అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు.కుల పెద్దల సమక్షంలో గతంలో జరిగిన పంచాయతీలో భూమిని నాలుగు వాటాదారులకు సమానంగా పంచుకోవాలని నిర్ణయించి తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. అయితే ఆ తర్వాత భూమి విషయంలో వివాదం మరింత ముదిరిందని పేర్కొన్నారు.భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, పట్టా మార్పులు, సర్వే నంబర్లకు బై నంబర్లు కేటాయించిన విధానంపై ఆర్టీఐ ద్వారా సమాచారం కోరినా సంబంధిత సమాచారం అందుబాటులో లేదని అధికారులు సమాధానం ఇచ్చారని వారసులు తెలిపారు. ఈ భూమిపై జిల్లా కోర్టుతో పాటు హైకోర్టులోనూ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.తమ భూమిపై వివాదం కోర్టులో ఉన్నందున సమస్య పరిష్కారం అయ్యే వరకు ఎవరూ సంబంధిత ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కేసు వివరాలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అధికారులు తక్షణమే స్పందించి రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, భూమి హక్కులపై స్పష్టత ఇవ్వాలని మేకల పుల్లయ్య వారసులు డిమాండ్ చేశారు. న్యాయం జరగకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మోగని తహసీల్దార్ ఫోన్.!

- బ్లాక్ లిస్టులో విలేకరి నెంబర్?...
- సమస్యలపై వార్తలు రాస్తే నెంబరు బ్లాక్లిస్టులో పెడతారా..?
- ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్...



**ప్రజా వాయిస్ బూర్గంపాడు :** ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ అధికారుల ఫోన్ నంబర్లే ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నాయి. బూర్గంపాడు మండలానికి సంబంధించిన రెవెన్యూ, కులం, ఆదాయం, ఒంటరి మహిళలకు సంబంధించిన దరఖాస్తులు, ధ్రువ పత్రాలు తదితర అంశాలపై సమాచారం కోసం బూర్గంపాడు తహసీల్దార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించిన సమయంలో ప్రజా వాయిస్ విలేకరికి బిజీ టోన్ రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. సమాచారం కోసం పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఫోన్ బిజీగా రావడంతో అనుమానం వచ్చిన విలేకరి మరో ఫోన్ నంబర్ నుంచి తహసీల్దార్‌కు ఫోన్ చేయగా, ఆ కాల్‌ను తహసీల్దార్ స్వీకరించి మాట్లాడినట్లు పేర్కొంటున్నారు. దీంతో తన నంబర్‌ను ప్రభుత్వ ఫోన్‌లో బ్లాక్ చేసినట్టుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**సమస్యలపై వార్తలు రాస్తే ఫోన్ నంబర్లు బ్లాక్ చేయడం సమంజసమేనా?...**

ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలు, అధికారుల పనితీరు, ప్రభుత్వ పథకాలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై విలేకరులు అధికారుల వివరణ కోరడం సాధారణ ప్రక్రియ. అయితే సమస్యలపై వార్తలు రాసినందుకు లేదా అధికారులను వివరణ కోరినందుకు విలేకరి ఫోన్ నంబర్‌ను ప్రభుత్వ ఫోన్‌లో బ్లాక్ లిస్టులో పెట్టడం సరైన విధానమేనా అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా ప్రభుత్వ అధికారి ఉపయోగించే అధికారిక ఫోన్ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, మీడియాకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అత్యవసరమైన రెవెన్యూ సమస్యలపై సమాచారం తెలుసుకోవాల్సిన సందర్భంలో అధికారి ఫోన్‌కు ప్రజలు సంప్రదించలేని పరిస్థితి ఏర్పడితే వారు ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్న కూడా తలెత్తుతోంది.

**ఒంటరి మహిళల దరఖాస్తులపై అయోమయం...**

బూర్గంపాడు మండలంలోని కొంతమంది ఒంటరి మహిళలు తమకు సంబంధించిన దరఖాస్తు విధానం, దరఖాస్తుతో జత చేయాల్సిన పత్రాలు, అర్హతలు తదితర వివరాలపై స్పష్టత లేక అయోమయానికి గురవుతున్నట్లు సమాచారం. అధికారిక సమాచారం తెలుసుకునేందుకు బూర్గుంపాడు ప్రజా వాయిస్ విలేకరి తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో తహసీల్దార్ ఫోన్ బిజి బిజి రావడంతో కావాలనే ప్రభుత్వ ఫోన్ లో నెంబర్ ని బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరిగింది.

**బీఎల్వోల పనితీరుపై వార్తలు రాస్తే..?**

ఇటీవల ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్వోల పనితీరుపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ప్రజా వాయిస్ లో వార్తలు ప్రచురించిన నేపథ్యంలోనే బూర్గుంపాడు తహసీల్దార్ ఈ రకంగా తన సొంత నిర్ణయాలు తీసుకోవడం మండలం లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే మీడియా బాధ్యత అని, ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత అధికారుల వివరణ తీసుకోవడం కూడా జర్నలిస్టుల విధానంలో భాగమని పలువురు పేర్కొంటున్నారు. అయితే వార్తల్లో అధికారుల వైపు కూడా స్పష్టత రావాలంటే వారి వివరణ తప్పనిసరిగా అవసరం. అలాంటి సమయంలో విలేకరుల ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా నంబర్లను బ్లాక్ చేయడం జరిగితే వాస్తవాలను ప్రజలకు ఎలా తెలియజేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

**నిబంధనలు ఉన్నాయా...?**

బూర్గంపాడు తహసీల్దార్ అధికారిక ఫోన్ నంబర్‌ను వ్యక్తిగత నిర్ణయంతో నిర్దిష్ట వ్యక్తుల కాల్స్‌కు అందుబాటులో లేకుండా చేయడానికి ఏమైనా నిబంధనలు ఉన్నాయా? అనే అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## సింగరేణి యజమాన్యం వెంటనే పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షకు(టీఎన్ టీయుసి) మద్దతు

- కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు మారు పేర్ల పెండింగ్ సమస్య



**ప్రజా వాయిస్ బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణిలో పనిచేసి మెడికల్ బోర్డు కు అప్లై చేసుకుని మెడికల్ అన్ఫిట్ అయిన ఉద్యోగస్తుల పిల్లలకు మారు పేర్ల సమస్యను ముడిపెట్టి విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పరిష్కారం కొరకై నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ నిరాహార దీక్షకు సింగరేణి కాలరీస్ లెవెల్ యూనియన్ టి ఎన్ టి యు సి తరపున పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము సింగరేణి కార్మికులు గత 35 సంవత్సరాల సర్వీసు చేసి వారి పిల్లలకు ఉద్యోగం కల్పించాలని ఆశతో ఎదురుచూసి అలిసిపోయారు. డిపెండెంట్ కార్మికుల పిల్లలు కూడా గత 12 సంవత్సరాల నుండి సింగరేణి యజమాన్యం సమస్యకు పరిష్కారం చూపునందున యజమాన్యం సింగరేణిలో గతంలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాల చుట్టూ మరియు ఇప్పుడు గెలిచిన గుర్తింపు ప్రాతిద్య సంఘాలు మేము గెలిచిన తర్వాత మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కార్మిక సంఘాల చుట్టూ సింగరేణి యాజమాన్యం చుట్టూ తిరుగుతూన్న వారిని అలసిపోయేలా యజమాన్యం చేస్తుంది. వారి ఆశలు నీరుగారకుండా తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అలాగే తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, తక్షణమే స్పందించి గతంలో మీరు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు స్పందించి ఉద్యోగాలు కల్పించాలని టిఎన్టియుసి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా వారిలో కొంతమంది కార్మికుల పిల్లలు ఒకరిద్దరూ కూడా చనిపోవడం జరిగింది. వారికి తక్షణమే కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబానికి అన్ని వసతులు కల్పించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని సింగరేణి కాలరీస్ లెవెల్ ఇండియన్ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు టిఎన్టియుసి కలిసి వచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని వారి పక్షాన వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వాళ్ళ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మారుపేరుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వాళ్ల పక్షాన పోరాటం చేస్తుందని టిఎన్ టీ యు సి నాయకులు హెచ్చరించారు. బెల్లంపల్లి టిఎన్టియుసి ఆఫీసులో జరిగిన అత్యవసర సమావేశంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు టి మణిరాం సింగ్ ఎస్సీఎల్ యు ప్రధాన కార్యదర్శి గద్దెల నారాయణ ఉపాధ్యక్షులు ఓ జీవరత్నం,జిల్లా నాయకులు టిఎన్టియుసి ఆర్ గంగాధర్ గౌడ్, కల్లుగీతా కార్మిక సంఘం నాయకులు బుల్లు మల్లయ్య, ఎస్ ఎస్ పాండే, ఏ కుమార్, ఎండి అజ్గర్, పాషా కె వెంకటేశం, పి యాదగిరి, పుల్లూరి భూషణ్, మాసాడి గోపాల్, పాల్గొన్నారు

## స్థలం మాదే.. నిర్మాణం ఎలా చేస్తారు

- బందెలదొడ్డిలో స్త్రీశక్తి భవనంపై స్థలదాత వారసుల అభ్యంతరం
- మార్కింగ్‌కు వెళ్లిన అధికారులను అడ్డుకున్న కుటుంబీకులు.. పనులు నిలిపివేయాలని డిమాండ్



**ప్రజా వాయిస్, అనంతగిరి:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం మండల పరిధిలోని మొగలాయికోట బందెలదొడ్డి స్థలంలో స్త్రీశక్తి భవన నిర్మాణానికి అధికారులు చేపట్టిన చర్యలు వివాదానికి దారితీశాయి. నిర్మాణానికి మార్కింగ్ చేసేందుకు పంచాయతీరాజ్ ఏఈ రాము వెళ్లగా స్థలదాత గాయం వెంకటరెడ్డి కుటుంబీకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అడ్డుకున్నారు. తమ తండ్రి 52 ఏళ్ల క్రితం సర్వే నంబర్ 343లోని 0–01 కుంట స్థలాన్ని కేవలం బందెలదొడ్డి వినియోగానికే ఇచ్చారని వారసులు గాయం అప్పిరెడ్డి, గాయం కోటిరెడ్డి తెలిపారు.ఇతర అవసరాలకు స్థలాన్ని వినియోగించడం తమకు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. బందెలదొడ్డి కోసం ఇచ్చిన స్థలంలో మరో నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్–1882లోని సెక్షన్ 126ను ప్రస్తావిస్తూ..
స్థలాన్ని నిర్దేశిత ప్రయోజనానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తే తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు తమకు ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ డీఈఈ సాయిరాంకు వారసులు వినతిపత్రం అందజేశారు. పశువుల స్టాండును తొలగించి స్త్రీశక్తి భవన నిర్మాణానికి చర్యలు చేపట్టడాన్ని నిలిపివేయాలని, స్థలాన్ని పాత వినియోగానికే పరిమితం చేయాలని కోరారు. తమ అనుమతి లేకుండా నిర్మాణం కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఆగని బెల్టు దందా..

- దుబ్బాక నియోజకవర్గంలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం





**ప్రజా వాయిస్ దుబ్బాక సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని పలు మండల కేంద్రాలు మరియు గ్రామాల్లో అక్రమ బెల్టు షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా కిరాణా షాపులు మరియు రహస్య ప్రాంతాలలో యథేచ్ఛగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ, ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం తూతూమంత్రపు చర్యలతో కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి.
గ్రామాల్లో అక్రమ మద్యం రవాణా మరియు అమ్మకాలపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో మరియు మీడియాలో వరుస కథనాలు ప్రచురితమైనా క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు రాలేదు. అధికారిక మద్యం షాపుల నుంచి పట్టపగలే యథేచ్ఛగా బెల్టు షాపులకు మద్యం రవాణా అవుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖకు ఈ అక్రమ దందా విషయాలు తెలియకుండా జరుగుతున్నాయా, లేక అధికారుల మౌనం వెనుక ఎవరి హస్తమైనా ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.
గ్రామాలలో గతంలో సర్పంచ్‌ల పాలన లేని సమయంలోనూ, ప్రస్తుతం కొత్త పాలకవర్గాలు కొలువుదీరినప్పటికీ బెల్టు షాపుల నియంత్రణపై ఎవరూ దృష్టి సారించడం లేదని విమర్శలున్నాయి. ప్రజాప్రతినిధులు మరియు అధికారులు మౌనం వహించడంతో అక్రమంగా మద్యం విక్రయించే వారికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈ కల్తీ మరియు అక్రమ మద్యం ఏరులై పారుతుండటంతో యువకులు, కూలీలు సర్వస్వం కోల్పోవడంతో పాటు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తు వీడి, క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గ్రామాలను బెల్టు షాపుల రహితంగా మార్చాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దద్దరిల్లిన జనగామ కలెక్టరేట్

- 500 మంది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడి
- పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ 10,500 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి.
- ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుండి ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు.
- పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయి.
- రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడ బోయిన మమత డిమాండ్






**ప్రజా వాయిస్ /జనగామ జిల్లా బ్యూరో చీఫ్ :** పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 500 మంది విద్యార్థులతో జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 10,500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఫీజు కట్టలేక చదువు మధ్యలో ఆపాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల దగ్గర నుండి ఫీజులను వసూలు చేసి ఒత్తిడి చేస్తున్నాయని, దీనివల్ల పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయని ఆరోపించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు:**

1. ప్రభుత్వ కళాశాలలు, హాస్టళ్లలో సౌకర్యాల కొరత
2. గురుకులాలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు లేకపోవడం
3. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీ చేయకపోవడం
4. విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం అలాగే రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్. జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్, సాత్విక్ రెడ్డి. జిల్లా సహాయ కార్యదర్శి జగన్, మురళి, నాయకులు సంతోష్, సాయితేజ, చరణ్, నిఖిల్, ధన్వంతరి, కావ్య, నందిని, శృతి తదితర జిల్లా నాయకులు, మండల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.